# సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

3rd ANNIVERSARY

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | ఆదివారం 03 నవంబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 276/ పేజీలు : 8 / వెల : రూ.5/-




టీటీడీ పాలకమండలిలో బీజేపీ నేత భానుప్రకాష్‌రెడ్డికి చోటు..



## ముగిసిన నారా లోకేశ్
# అమెరికా పర్యటన

- వారం రోజుల పర్యటనలో 100కు పైగా దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో భేటీలు
- పరిశ్రమల ప్రతినిధుల్లో రాష్ట్రంలో పెట్టుబడులపై నమ్మకం కలిగించారు
- ఏపీలో పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న అనుకూలతలతో పాటు సీఎం చంద్రబాబు విజన్ ఆవిష్కరణ
- ఐదేళ్ల విధ్వంసక పాలనలో దెబ్బతిన్న బ్రాండ్ ఏపీని పునరుద్ధరించడమే లక్ష్యంగా లోకేశ్ పర్యటన
- ఆయన ప్రతిపాదనలపై పలు దిగ్గజ కంపెనీలు సానుకూల సంకేతాలు ఇచ్చాయి
- భేటీలతో జనవరిలో దావోస్‌లో జరిగే పెట్టుబడుల సదస్సులో పెద్దఎత్తున ఒప్పందాలు జరిగే అవకాశం
- యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు కల్పించే పరిశ్రమలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తాం

అమెరికాలో ఏపీ మంత్రి నారా లోకేశ్ పెట్టుబడుల యాత్ర విజయవంతంగా ముగిసింది. వారం రోజుల పర్యటనలో 100కు పైగా దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో ఆయన వరుస భేటీలు నిర్వహించారు. పరిశ్రమల ప్రతినిధుల్లో రాష్ట్రంలో పెట్టుబడులపై నమ్మకం కలిగించారు. ఏపీలో పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న అనుకూలతలతో పాటు సీఎం చంద్రబాబు విజన్‌ను ఆయన ఆవిష్కరించారు. ఐదేళ్ల విధ్వంసక పాలనలో దెబ్బతిన్న బ్రాండ్ ఏపీని పునరుద్ధరించడమే లక్ష్యంగా లోకేశ్ పర్యటన సాగింది. ఆయన ప్రతిపాదనలపై పలు దిగ్గజ కంపెనీలు సానుకూల సంకేతాలు ఇచ్చాయి. ఈ భేటీల ఫలితంగా జనవరిలో దావోస్‌లో జరిగే పెట్టుబడుల సదస్సులో పెద్దఎత్తున ఒప్పందాలు జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు కల్పించే పరిశ్రమలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తామని లోకేశ్ తెలిపారు. చివరి రోజున న్యూయార్క్‌లోని విట్ బై హోటల్‌లో పారిశ్రామివేత్తలతో ఆయన సమావేశం నిర్వహించారు. బ్యాంక్ ఆఫ్ అమెరికా వైస్ ఛైర్మన్ పూర్ణ ఆర్

..2వ పేజీలో

## దెబ్బతిన్న వ్యవస్థలను...
# పునరుద్ధరించాలి

కొత్తగా నియమితులైన ఉపకులపతులు సీఎం రేవంత్‌రెడ్డితో సమావేశం

వీసీలతో సీఎం రేవంత్‌రెడ్డి

- కొంతకాలంగా యూనివర్సిటీలపై నమ్మకం తగ్గుతోంది..మళ్లీ విశ్వాసం పెంచేలా పనిచేయాలి
- వ్యవస్థల పునరుద్ధరణకు ఏం చేయాలో అధ్యయనం చేయాలని ఉపకులపతులకు సీఎం సూచన
- ఒత్తిళ్ల ప్రభావంతో వీసీలను నియమించలేదు..సామాజిక సమీకరణలనే పరిగణనలోకి తీసుకున్నాం
- వీసీలు బాగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలి
- తప్పులు చేస్తే ఆశ్చర్యకరమైన నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుంది : సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరిక
- మంచి పని చేయడానికి వైస్ ఛాన్సలర్లకి స్వేచ్ఛ.. ప్రభుత్వ సహకారం ఉంటుందని హామీ
- గతంలో వీసీలను విద్యార్థులు ఏళ్ల తరబడి గుర్తు పెట్టుకునే వారని.. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు
- విశ్వవిద్యాలయాల్లో డ్రగ్స్, గంజాయి విక్రయాలపై దృష్టి పెట్టాలి..
- విద్యార్థులను గమనిస్తూ అవసరమైన వారికి కౌన్సెలింగ్ ఇవ్వాలి : తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్ : రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలను సమూలంగా ప్రక్షాళన చేసి.. దెబ్బతిన్న వ్యవస్థలను పునరుద్ధరించాలని కొత్త వైఎస్‌ఛాన్సలర్లకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. కొత్తగా నియమితులైన ఉపకులపతులు సీఎం రేవంత్‌రెడ్డితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. కొంతకాలంగా యూనివర్సిటీలపై నమ్మకం తగ్గుతోందని, మళ్లీ విశ్వాసం పెంచేలా పనిచేయాలన్నారు. వ్యవస్థల పునరుద్ధరణకు ఏం చేయాలో అధ్యయనం చేయాలని ఉపకులపతులకు సీఎం సూచించారు. యూనివర్సిటీల్లో ప్రస్తుత పరిస్థితులపై సమగ్ర అధ్యయనం కోసం అవసరమైతే కన్సల్టెన్సీలను నియమించుకొని నివేదిక తయారు చేసుకోవాలన్నారు. ఒత్తిళ్ల ప్రభావంతో వీసీలను నియమించలేదని.. ప్రతిభ, సామాజిక సమీకరణలనే పరిగణనలోకి తీసుకున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. వీసీలు బాగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని.. తప్పులు చేస్తే ఆశ్చర్యకరమైన నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుందని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. మంచి పని చేయడానికి వైస్ ఛాన్సలర్లకి స్వేచ్ఛ.. ప్రభుత్వ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. గతంలో వీసీలను విద్యార్థులు ఏళ్ల తరబడి గుర్తు పెట్టుకునే వారని.. ఇప్పుడు ఆ పరిస్థితి లేదని సీఎం వ్యాఖ్యానించారు. విశ్వవిద్యాలయాల్లో డ్రగ్స్, గంజాయి విక్రయాలపై దృష్టి పెట్టాలని.. విద్యార్థులను గమనిస్తూ అవసరమైన వారికి కౌన్సెలింగ్ ఇవ్వాలని రేవంత్ రెడ్డి సూచించారు.


## మూడేళ్ల బాలికపై హత్యాచార ఘటన..
# నిందితులపై కఠిన చర్యలు

ఏపీ సీఎం చంద్రబాబునాయుడు

- బాలిక కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది
- చిన్నారి కుటుంబానికి రూ.10 లక్షలు అందజేయాలి
- ఆదివారం మధ్యాహ్నం బాధిత కుటుంబానికి చెక్కు అందజేత
- అభం శుభం తెలియని చిన్నారికి చాక్లెట్లు
- ఆశ చూపి దారుణానికి పాల్పడటం హేయం
- నిందితుడిని వెంటనే అరెస్టు చేయాలి : పోలీసు అధికారులకు ఆదేశం
- ఈ ఘటనపై సత్వరమే విచారణ జరిపి నిందితుడికి శిక్ష పడేలా చేస్తాం

హోంమంత్రి అనిత

**అమరావతి:** తిరుపతి జిల్లా వడమాలపేటలో మూడేళ్ల బాలికపై హత్యాచార ఘటనపై సీఎం చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బాలిక కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. చిన్నారి కుటుంబానికి రూ.10 లక్షలు అందజేయాలని కలెక్టర్‌ను ఆదేశించారు. ఆదివారం మధ్యాహ్నం బాధిత కుటుంబానికి హోంమంత్రి అనిత ఇందుకు సంబంధించిన చెక్కును అందజేయనున్నారు. తిరుపతి జిల్లా వడమాలపేట మండలంలో మూడేళ్ల బాలికపై హత్యాచారం ఘటనపై హోంమంత్రి అనిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అభం శుభం తెలియని చిన్నారికి చాక్లెట్లు ఆశ చూపి దారుణానికి పాల్పడటం హేయమన్నారు. నిందితుడిని



వెంటనే అరెస్టు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. మృతి చెందిన బాలిక కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ఆమె పేర్కొన్నారు. ఈ ఘటనపై సత్వరమే విచారణ జరిపి నిందితుడికి శిక్ష పడేలా చేస్తామని అనిత తెలిపారు.

## సంక్రాంతిలోపు రోడ్లపై ఉన్న...
# గుంతలన్నీ పూడ్చాలి

రోడ్లు అనేవి నాగరికతకు చిహ్నం

- రహదారులు బాగుంటే పరిశ్రమలు వస్తాయి
- 'రాష్ట్రంలోని రోడ్లు నరకానికి రహదారిగా మారాయి
- రహదారులు ఈ దుస్థితికి రావడానికి గత పాలకులే కారణం
- గత సీఎం రోడ్లపై ఈత కొలనులు ఏర్పాటు చేశారు
- రహదారులు అభివృద్ధికి చిహ్నం
- గుంతలు లేని రోడ్లకు వెన్నలపాలెంలో శంకుస్థాపన చేశాం
- రహదారులు బాగుంటే వ్యాపారాలు బాగా జరుగుతాయి
- రౌడీ రాజకీయాలు వద్దు.. అభివృద్ధి రాజకీయాలు కావాలి
- 2014-19లో రహదారులు ఎలా ఉండేవో గుర్తుకు తెచ్చుకోవాలి
- చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 24 వేల కి.మీ సిమెంట్ రోడ్లు వేశాం
- రహదారులపై గుంతలు లేకుండా చూసే బాధ్యత మాది
- రాష్ట్రంలో మళ్లీ భూతం రాకుండా చూసే బాధ్యత ప్రజలది
- గుంతలు పూడ్చేందుకు వారికి మనసు రాలేదు..
- గత సీఎం రాజధాని పేరిట మూడు ముక్కలాట ఆడారు
- రూ.450 కోట్లు పెట్టి రుషికొండలో మాత్రం ప్యాలెస్ కట్టుకున్నారు
- దోచుకోవడం తప్ప జగన్‌కు అభివృద్ధి తెలియదు..
- విశాఖపట్నంలో రైల్వే జోన్ ఏర్పాటుకు వైకాపా స్థలం ఇవ్వలేదు
- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే
- విశాఖ రైల్వే జోన్‌కు స్థలం కేటాయించాం
- నక్కపల్లి వద్ద స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తాం
- దొంగతనంగా ఇసుక వ్యాపారం చేస్తే ఊరుకునేది లేదు
- రాష్ట్రంలో ఉచిత ఇసుకలో ఎక్కడా రాజీ లేదు
- మద్యంలో ఇష్టానుసారం ధరలు పెంచితే ఊరుకోను
- బెల్ట్ షాపులు పెడితే బెల్ట్ తీస్తా..: ఏపీ సీఎం చంద్రబాబు

గుంతలు పూడ్చేందుకు వారికి మనసు రాలేదు.. "గత సీఎం రాజధాని పేరిట మూడు ముక్కలాట ఆడారు. రోడ్లపై గుంతలు పూడ్చేందుకు జగన్‌కు మనసు రాలేదు. రూ.450 కోట్లు పెట్టి రుషికొండలో మాత్రం ప్యాలెస్ కట్టుకున్నారు. ఇలాంటి వారికి ఎలాంటి శిక్ష వేయాలో కూడా తెలియట్లేదు"

**అనకాపల్లి:** రోడ్లు అనేవి నాగరికతకు చిహ్నమని.. రహదారులు బాగుంటే పరిశ్రమలు వస్తాయని సీఎం చంద్రబాబు అన్నారు. అనకాపల్లి జిల్లాలో ఆయన పర్యటించారు. వెన్నెలపాలంలో రహదారిపై ఉన్న గుంతలు పూడ్చే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీఎం వెంట మంత్రులు అనిత, కొల్లు రవీంద్ర తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. "రాష్ట్రంలోని రోడ్లు నరకానికి రహదారిగా మారాయి. రహదారులు ఈ దుస్థితికి రావడానికి గత పాలకులే కారణం. గత సీఎం రోడ్లపై ఈత కొలనులు ఏర్పాటు చేశారు. రహదారులు అభివృద్ధికి చిహ్నం. గుంతలు లేని రోడ్లకు వెన్నలపాలెంలో శంకుస్థాపన చేశాం. రహదారులు బాగుంటే వ్యాపారాలు బాగా జరుగుతాయి. సంక్రాంతిలోపు రోడ్లపై ఉన్నటువంటి గుంతలన్నీ పూడ్చాలి. రౌడీ రాజకీయాలు వద్దు.. అభివృద్ధి రాజకీయాలు కావాలి. 2014-19లో రహదారులు ఎలా ఉండేవో గుర్తుకు తెచ్చుకోవాలి. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 24 వేల కి.మీ సిమెంట్ రోడ్లు వేశాం. రహదారులపై గుంతలు లేకుండా చూసే బాధ్యత మాది. రాష్ట్రంలో మళ్లీ భూతం రాకుండా చూసే బాధ్యత ప్రజలది"

**దోచుకోవడం తప్ప జగన్‌కు అభివృద్ధి తెలియదు..** "విశాఖపట్నంలో రైల్వే జోన్ ఏర్పాటుకు వైకాపా స్థలం ఇవ్వలేదు. దోచుకోవడం తప్ప అభివృద్ధి తెలియని జగన్ కేంద్ర ప్రభుత్వానికి సహకరించకుండా రాష్ట్ర అభివృద్ధిని గాలికొదిలేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విశాఖ రైల్వే జోన్‌కు స్థలం కేటాయించాం. నక్కపల్లి వద్ద స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తాం. ఇంటికొక ఐటీ ఉద్యోగి రావాలని గతంలో పిలుపు ఇచ్చాం. గ్రామాల్లో సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నాం. దీపం పథకాన్ని గతంలో అవహేళన చేశారు. నేడు దీపం 2 కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. వ్యవసాయానికి, డ్వాక్రా మహిళలకు డ్రోన్లు అందించే కార్యక్రమాన్ని చేపట్టాం. 175 నియోజక వర్గాల్లో 175 పారిశ్రామిక హబ్‌లు ఏర్పాటు చేస్తాం. రతన్ టాటా స్ఫూర్తితో ఇంటికొక పారిశ్రామికవేత్తను తయారు చేయాలన్నది కూటమి ప్రభుత్వ లక్ష్యం".. "ఐదేళ్ల విధ్వంసంతో రాష్ట్రంలో అనేక సవాళ్లు ఎదురయ్యాయి. జరిగిన నష్టాన్ని ఐదు నెలల సమయంలో సరిదిద్దే చర్యలు చేపట్టాం. పోలవరం నీళ్లు విశాఖకు తరలిస్తాం. అనకాపల్లిని పేదరికం లేని జిల్లాగా మారుస్తాం" అని చంద్రబాబు అన్నారు.



అనకాపల్లి జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటించారు. వెన్నెలపాలంలో రహదారిపై ఉన్న గుంతలు పూడ్చే కార్యక్రమంలో పాల్గొన్నారు

**దొంగతనంగా ఇసుక వ్యాపారం చేస్తే ఊరుకునేది లేదు...** "రాష్ట్రంలో ఉచిత ఇసుకలో ఎక్కడా రాజీ లేదు. దొంగతనంగా ఇసుక వ్యాపారం చేస్తే ఊరుకునేది లేదు. మద్యంలో ఇష్టానుసారం ధరలు పెంచితే ఊరుకోను. బెల్ట్ షాపులు పెడితే బెల్ట్ తీస్తా. గతంలో చెత్త పన్ను అంటూ చెత్త పాలన చేశారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా గుంతలు లేని రోడ్లు ఉండాలి. డ్రోన్లు పంపించి గుంతల రోడ్లను పరిశీలిస్తాం" "సమాజంలో పరమ నీచులు ఉన్నారు. ఆడపిల్ల అంటే విలాస వస్తువు కాదు. పసిపిల్లలపై అత్యాచారాలు చేస్తున్నారంటే వారిని ఏమనాలి? ఎవరైనా ఆడపిల్లల జోలికొస్తే వారికి అదే చివరి రోజు" అని చంద్రబాబు హెచ్చరించారు.

సూర్య

ఆదివారం 03 నవంబర్, 2024

## రుషికొండపై సీఎం చంద్రబాబు..

# నిర్మాణాలు, నిర్వహణ ఖర్చుపై ఆరా

**ముఖ్యమంత్రి చంద్రబాబు ఉమ్మడి విశాఖ జిల్లా పర్యటన కొనసాగుతోంది. అనకాపల్లి జిల్లా పర్యటన అనంతరం పరవాడ నుంచి నేరుగా రుషికొండకు చేరుకొని అక్కడి భవనాలను పరిశీలించారు.**



**విశాఖ:** ముఖ్యమంత్రి చంద్రబాబు ఉమ్మడి విశాఖ జిల్లా పర్యటన కొనసాగుతోంది. అనకాపల్లి జిల్లా పర్యటన అనంతరం పరవాడ నుంచి నేరుగా రుషికొండకు చేరుకున్నారు. పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుతో కలిసి రుషికొండలో చేపట్టిన నిర్మాణాలను చంద్రబాబు పరిశీలించారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో సుమారు రూ.500 కోట్లు ఖర్చు చేసి రుషికొండపై భవనాలు (ఏడు బ్లాక్‌లు) నిర్మించారు. గత నాలుగు నెలలుగా ఇక్కడి భవనాలు, ఉద్యానవనాల నిర్వహణ, విద్యుత్ వినియోగం కోసం పెద్దమొత్తంలో ఖర్చు చేస్తున్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. ప్రజాధనం దుర్వి నియోగం అవుతోందని.. దీనిపై ఒక నిర్ణయానికి రావాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. అందులో భాగంగానే పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్, పర్యావరణ శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇప్పటికే రుషికొండకు వచ్చి ఇక్కడి భవనాలను పరిశీలించారు. ఇప్పుడు సీఎం చంద్రబాబు సైతం ఇక్కడి భవనాలను పరిశీలించారు. నిర్వహణ పరంగా చూస్తే ఖర్చుతో కూడుకున్న వ్యవహారం కావడంతో.. ఈ భవనాలను ఎం చేయాలి? ఏ విధంగా ఉపయోగించాలి? అనే విషయాలపై చంద్రబాబు అధికారులతో చర్చిస్తున్నారు. అధికారులు పూర్తి సమాచారాన్ని ముఖ్యమంత్రికి వివరిస్తున్నారు. ఏ మేరకు ఇక్కడ విద్యుత్ వినియోగం జరుగుతోందనే వివరాలను ఆ శాఖ అధికారులు సీఎంకు వివరించారు. ఈ భవనాలను భవిష్యత్తులో ఏ విధంగా వినియోగించాలనే అంశంపై ప్రజాభిప్రాయం తీసుకోవడంపై ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది.

## ముగిసిన నారా లోకేశ్

# అమెరికా పర్యటన

**(మొదటిపేజి తరువాయి)** సగ్గుర్తిని కలవడానికి ట్రాఫిక్ రద్దీలో కాలినడకన వెళ్లారు. బ్లూప్రింట్‌తో వచ్చే పరిశ్రమలకు ఎటువంటి జాప్యం లేకుండా వెనువెంటనే అనుమతులు ఇచ్చేందుకు ఆంధ్రప్రదేశ్ ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు చురుగ్గా పనిచేస్తోందని తెలిపారు. పెట్టుబడులకు అన్నివిధాలా అనుకూలమైన వాతావరణం నెలకొన్న ఏపీని ఒకసారి సందర్శించాల్సిందిగా అమెరికా పారిశ్రామికవేత్తలకు లోకేశ్ విజ్ఞప్తి చేశారు.

## వల వేశారంటే.. రూ.లక్షలు, రూ.కోట్లు ఖతమే..!

**మీరు ఊహించనంత నెక్ట్స్ లెవెల్**

ఒకనాడు.. దారి కాచి దోపిడీ చేసేవాళ్లు. దండయాత్రలు చేసి కొల్లగొట్టేవాళ్లు. ఇళ్లల్లో పడి దోచుకెళ్లే వాళ్లు. తరువాత.. ట్రెండ్‌కు తగ్గట్టుగా డెబిట్‌కార్డులు, క్రెడిట్ కార్డులు, ఏటీఎంలు.. లేటెస్ట్‌గా యూపీఐలతో మోసం చేయడం మొదలుపెట్టారు. ఇప్పుడైతే.. మరీ




అడ్వాన్స్‌డ్‌గా ఉన్నారు. పీకమీద కత్తిపెట్టరు. ఆయుధాలతో బెదిరించరు. మీ ఇంటికి రారు.. నగానట్రా దోచుకెళ్లరు. జస్ట్.. ముచ్చెమటలు పట్టించి కోట్లు కొట్టేస్తారు. ఎదుటి వాళ్లను ఉన్నచోటే ఉంచి.. వాళ్ల అకౌంట్లలోని డబ్బులు మొత్తం ఖాళీ చేస్తారు. దానికంటే ముందు డిజిటల్ అరెస్ట్ చేస్తారు. ఈమధ్య బాగా పాప్యులర్ అయిన క్రైమ్.. ఈ 'డిజిటల్ అరెస్ట్'. ఒక్కో డిజిటల్ అరెస్ట్‌ది ఒక్కో స్టోరీ. వింటే.. ఔరా అనాల్సిందే. అలా ఉంటాయవి. ఇంతకీ, ఎలా చేస్తారీ డిజిటల్ అరెస్ట్..? భయం. భయమే నేరగాళ్ల పెట్టుబడి. అది కూడా ఎలాంటి భయం చూపిస్తారో తెలుసా. ఎమోషన్స్‌తో ముడిపెట్టి భయపెడతారు. ఓ రియల్ ఇన్సిడెంట్ చెబుతా వినండి. ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రాలో ప్రభుత్వ టీచర్‌గా పనిచేస్తున్న మాల్తీ వర్మ అనే మహిళకు ఓ వీడియో కాల్ వచ్చింది. 'మీ కూతురు వ్యభిచారం చేస్తూ పట్టుబడింది.. ప్రస్తుతం జైల్లో ఉంది' అంటూ కాల్ చేశారు. కన్నకూతురుపై ఎంత నమ్మకం ఉన్నా సరే.. ఆ క్షణంలో ఆలోచన కోల్పోతారనుకుంటా. 'ఏమో చేయని తప్పుకు ఇలా ఇరికిస్తున్నారేమో.. అక్రమంగా కేసులు పెడుతున్నారేమో.. అందుకే జైల్లో పెట్టారేమో' అని క్షణకాలంలోనే ఇన్ని ప్రశ్నలూ వెంటాడుతుంటాయి. పైగా ఒక తల్లికి ఇంతకంటే షాకింగ్ న్యూస్ మరొకటేం ఉంటుంది. వాట్సాప్‌లో వీడియో కాల్ చేసి.. తన కూతురు గురించి కాలేజ్ వివరాలు, ఉంటున్న ఏరియా, ఆధార్ డిటైల్స్ చెప్పి భయపెడుతుంటే తల్లడిల్లిపోయింది ఆ తల్లి. 'వెంటనే లక్ష రూపాయలు ట్రాన్స్‌ఫర్ చేస్తావా.. లేకపోతే మీ కూతురు, మీ కుటుంబం పరువును బజారుకీడ్చమంటావా' అని బెదిరించారు. కనీసం ఆలోచించుకునే సమయం కూడా ఇవ్వలేదు. 'వెంటనే కావాలి, లక్ష రూపాయలు ట్రాన్స్‌ఫర్ చేయాలి, లేదంటే వీడియో సోషల్‌మీడియాలో పెడతాం' అంటూ వెంటాడారు. ఆ భయానికి ఆ తల్లి గుండె పగిలింది. గుండెపోటుతో కుప్పకూలిపోయింది. ఈ మొత్తం ఎపిసోడ్‌లో జరిగింది డిజిటల్ అరెస్టే. కనీసం ఆలోచించుకునే సమయం ఇవ్వరు. ఎమోషన్స్‌తో ఆడుకుంటారు. ఫోన్‌లోనే భయపెడతారు. కాల్ కట్ చేయడం కాదు కదా, పక్కకు వెళ్లేంత ఛాన్స్ కూడా ఇవ్వరు. డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేయించుకునేంత వరకు కాల్ లేదా వీడియో కాల్‌లో అలా బంధించి ఉంచుతారు. ఈ డిజిటల్ అరెస్టులు ఎంతో కాలంగా జరుగుతున్నప్పటికీ.. ఆగ్రాలో ఓ తల్లి గుండె ఆగడంతో మరింత సెన్సేషనల్‌గా మారింది. అందుకే, సాక్షాత్తు ప్రధాని మోదీనే ఈ డిజిటల్ అరెస్టుల గురించి మాట్లాడారు. మన్ కీ బాత్‌లో ప్రత్యేకంగా ప్రస్తావించి మరీ దేశ ప్రజలను అలర్ట్ చేశారు. ఎందుకంటే.. అలాంటి కాల్స్‌ని అంత ఈజీగా అరికట్టలేమని ప్రధానికి కూడా తెలుసు. సో, ముందుగా చేయాల్సింది ప్రజల్లో అవగాహన తీసుకురావడమే. సైబర్ నేరగాళ్ల ఆటకట్టించాలంటే ముందుగా ప్రజలను అలర్ట్ చేయాలి. అదే పనిచేశారు ప్రధాని మోదీ.

## ఖబడ్దార్.. ఆడబిడ్డల జోలికొస్తే

# అదే చివరి రోజు..

**సీఎం చంద్రబాబు మాస్ వార్నింగ్**

**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మహిళలు, పిల్లలపై జరుగుతున్న అత్యాచారాలపై తీవ్రంగా స్పందించారు. నిందితులకు కఠిన శిక్షలు పడతాయని హెచ్చరించారు. ఇటువంటి నేరాలను అరికట్టడానికి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని.. ఖబడ్ధార్ అంటూ హెచ్చరించారు.**



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం అనకాపల్లి జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా అత్యాచార ఘటనలపై స్పందించిన చంద్రబాబు.. నిందితులకు అదే చివరి రోజు అవుతుంది.. ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు. చిన్న పిల్లలపై అత్యాచారాలు చేస్తున్నారంటే వీళ్లు మనుషులేనా? అని ప్రశ్నించారు సీఎం చంద్రబాబు. గంజాయి, మద్యం వల్లే ఇలాంటి అఘాయిత్యాలు జరుగుతున్నాయి.. ఇద్దరు, ముగ్గురిని నడిరోడ్డుపై ఉరితీస్తేనే అలాంటివాళ్లు దారికొస్తారన్నారు. ఆడపిల్ల అంటే విలాస వస్తువు కాదు. ఎవరైనా ఆడపిల్లల జోలికి వస్తే అదే చివరిరోజు అవుతుందని నేరస్తులను హెచ్చరించారు. మామూలుగా వదిలిపెడితే కంట్రోల్ లోకి రారని.. ఒళ్లు వణికెటట్లు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇలాంటి నేరస్థులకు అదే చివరి రోజు కావాలి.. అదే చీకటి రోజు కావాలంటూ మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానంటూ పేర్కొన్నారు. ఇదే తన హెచ్చరిక అని.. ఖబడ్దార్ జాగ్రత్తగా ఉండాలంటూ హెచ్చరించారు. ఆడపిల్లలు విలాస వస్తువులు కాదని.. ఎక్కడికక్కడ సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని.. అలాంటి నేరస్తులను వెంటనే వారిని గుర్తించి మక్కెలు విరగ్గొట్టేలా చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. చట్టాలను సైతం కఠినతరం చేశామని.. వెంటనే శిక్షలు పడేలా చేస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రోడ్లకు గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని చంద్రబాబు సర్కార్ చేపట్టింది. వెన్నెలపాలెంలో రోడ్ల మరమ్మత్తుల కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. స్వయంగా పారపట్టి గుంతల్లో మట్టి పోశారు సీఎం చంద్రబాబు. రాష్ట్రవ్యాప్తంగా గోతులు పడిన రహదారులకు సంక్రాంతి నాటికి మరమ్మత్తులు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీని కోసం 350 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. దీంతో పాటు మరో రూ.220 కోట్ల మేర రాష్ట్ర విపత్తుల నిధి నుంచి కూడా నిధులను ప్రభుత్వం విడుదల చేసింది.

## వైకాపా మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌పై

## పోలీసులకు ఫిర్యాదు చేసిన వాసిరెడ్డి పద్మ




**విజయవాడ:** వైకాపా మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌పై ఏపీ మహిళా కమిషన్ మాజీ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అత్యాచార బాధితుల పేర్లను మాధవ్ వెల్లడిస్తున్నారని విజయవాడ సీపీ రాజశేఖర్‌బాబుకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. అత్యాచార బాధితుల పేర్లు వెల్లడించడం దుర్మార్గమని, వైకాపా మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌పై చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. రాజకీయపరమైన నిర్ణయాన్ని వారంలో ప్రకటిస్తానని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని తనకు ఆప్తులు అని చెప్పారు. వాసిరెడ్డి పద్మ ఇటీవల వైకాపా పార్టీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఆ సందర్భంగా ఆమె వైకాపా అధ్యక్షుడు జగన్‌పై తీవ్ర విమర్శలు చేశారు.

# టీటీడీ పాలకమండలిలో బీజేపీ నేత భానుప్రకాష్‌రెడ్డికి చోటు..

**మొత్తం 29 మందితో జీవో విడుదల**

**ఇటీవల కొత్తగా ఏర్పాటైన టీటీడీ పాలకమండలిని మరింత విస్తరించింది. బీజేపీ సీనియర్ నేత భాను ప్రకాష్‌రెడ్డికి చాన్స్ ఇవ్వడంతోపాటు.. నలుగురిని ఎక్స్ అఫీషియో సభ్యులుగా చేర్చింది ఏపీ ప్రభుత్వం. టీడీపీ నుంచి ముగ్గురు ఎమ్మెల్యేలతో పాటు పలువురు నాయకులకు, జనసేన కోటాలో ముగ్గురికి స్థానం దక్కింది.**

తిరుమల తిరుపతి దేవస్థానం కొత్త పాలక మండలిని ఏర్పాటు చేస్తూ ఏపీ ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు విడుదల చేసింది. మూడు రోజుల క్రితం 24 మంది సభ్యులతో పాలక మండలిని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించిన ప్రభుత్వం.. తిరుపతికి చెందిన సీనియర్ బీజేపీ నేత భానుప్రకాష్‌రెడ్డికి పాలక మండలిలో చోటు కల్పించింది. అలాగే.. ఎక్స్ అఫీషియో సభ్యులుగా దేవదాయశాఖలోని రెవెన్యూ కార్యదర్శి.. దేవదాయశాఖ కమిషనర్, టీటీడీ ఈవో, తుడా ఛైర్మన్‌ను చేర్చింది. బీఆర్ నాయుడు ఛైర్మన్‌గా అధికారులతో కలిపి మొత్తం 29 మందితో పాలక మండలిని ఏర్పాటు చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం బోర్డులో ఆంధ్రప్రదేశ్ తర్వాత తెలంగాణకు ఎక్కువ ప్రాధాన్యం దక్కింది. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన వారికి బోర్డులో స్థానం లభించింది. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌గా పని చేసిన వ్యక్తిని తొలిసారి టీటీడీ బోర్డులో



నియమించారు. మాజీ సీజేఐ జస్టిస్ హెచ్ఎల్ దత్తును బోర్డు సభ్యుడిగా నియమించారు. టీడీపీ నుంచి ముగ్గురు ఎమ్మెల్యేలతో పాటు పలువురు నాయకులకు, జనసేన కోటాలో ముగ్గురికి స్థానం దక్కింది. భానుప్రకాష్‌రెడ్డికి చాన్స్ ఇవ్వడంతో బీజేపీ నుంచి ఒకరికి అవకాశం దక్కినట్లు అయింది. అలాగే.. ముగ్గురు మహిళలకు అవకాశం లభించింది. తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులుగా నియమించడంపై పలువురు సభ్యులు స్పందించారు. ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. టీటీడీ బోర్డు ద్వారా వెంకన్న భక్తులకు మరింత ఉన్నత సేవలు అందించడానికి కృషి చేస్తామన్నారు. ప్రతి భక్తుడికి వెంకన్న సులభ దర్శనం జరిగేలాగా బోర్డు ద్వారా చర్యలు చేపడతామని వెల్లడించారు టీటీడీ పాలకమండలి సభ్యులు. అంతేకాదు.. గతంలో టీటీడీ పాలకమండలిలో సభ్యులుగా ఉన్నవారికి మరోసారి స్థానం దక్కింది.

## స్ట్రీట్ ఫుడ్స్ తింటున్నారా?

# బాబోయ్.! ప్రాణాలు పోతాయ్.. బీ కేర్‌ఫుల్

**అసలు హైదరాబాద్ స్ట్రీట్ ఫుడ్ అంటే ముందుగా గుర్తొచ్చేవి కొన్ని మాత్రమే. వాటిలో ఇరానీ చాయి, షవర్మా, పానీపూరీలు గుర్తొస్తాయి. హైదరాబాద్‌లో ఓల్డ్ సిటీ నుంచి హైటెక్ సిటీ వరకు స్ట్రీట్ ఫుడ్‌కు ఉన్న క్రేజ్ బడా రెస్టారెంట్లకు సైతం ఉండదు.**

దేశంలో హైదరాబాద్ స్ట్రీట్ ఫుడ్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఇక్కడ స్ట్రీట్ ఫుడ్‌ను ఇష్టపడని వారు ఉండరు. చిన్నపిల్లల నుండి పెద్దవారి దాకా అందరూ స్ట్రీట్ ఫుడ్ అభిమానులే. అయితే తాజాగా బయటపడుతున్న కొన్ని సంచలన విషయాలు స్ట్రీట్ ఫుడ్ ప్రియులకు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇటీవల ఫుడ్ సేఫ్టీ అధికారులు వరుసగా జరుపుతున్న దాడుల్లో కీలక అంశాలు బయటపడుతున్నాయి. మరోవైపు స్ట్రీట్



ఫుడ్ తిని ఒక మహిళ మరణించిన ఘటన కూడా హైదరాబాద్‌లో చోటు చేసుకుంది. అసలు హైదరాబాద్ స్ట్రీట్ ఫుడ్ అంటే ముందుగా గుర్తొచ్చేవి కొన్ని మాత్రమే. వాటిలో ఇరానీ చాయి, షవర్మా, పానీపూరీలు గుర్తొస్తాయి. హైదరాబాద్‌లో ఓల్డ్ సిటీ నుంచి హైటెక్ సిటీ వరకు స్ట్రీట్ ఫుడ్‌కు ఉన్న క్రేజ్ బడా రెస్టారెంట్లకు సైతం ఉండదు. అలాంటి స్ట్రీట్ ఫుడ్‌ను ఆస్వాదించే సమయంలో కొన్ని జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాల్సిందే. ఇటీవల బంజారాహిల్స్‌లో స్ట్రీట్ ఫుడ్ తిని రేష్మ అనే మహిళ మరణించిన విషయం తెలిసిందే. బంజారాహిల్స్‌లోని వారాంతపు సంతలో మొమోస్ కౌంటర్ ఏర్పాటు చేశారు. తన బంధువులతో సహా అక్కడికి వెళ్లి మోమోస్ తిన్న రేష్మ అపస్మారక పరిస్థితిలోకి వెళ్లి చికిత్స పొందుతూ నిమ్స్ హాస్పిటల్లో మరణించింది. ఆమెతోపాటు %ఎశీఎశీం% తిన్న మరో 50 మంది అనారోగ్యానికి గురయ్యారు. ఈ మోమోస్ తయారు చేసిన వ్యక్తులను బంజారా హిల్స్ పోలీసులు గుర్తించారు. హైదరాబాద్ ఖైరతాబాద్ దగ్గర ఉన్న చింతల బస్తీలో ఒక చిన్న రూమ్‌ని అద్దెకు తీసుకొని %ఎశీఎశీం%ను తయారు చేస్తారు. వీటి తయారీకి నాసిరకం పదార్థాలు వినియోగించడంతో పాటు అపరిశుభ్ర వాతావరణంలో వీటిని తయారు చేసినట్టు పోలీసులు గుర్తించారు. ఈ ఘటనలో మొత్తం ఆరుగురిని బంజారా హిల్స్ పోలీసులు అరెస్టు చేశారు. వీరు బంజారాహిల్స్‌తో పాటు పలు ప్రాంతాల్లో వారాంతపు సంతల్లో ఇలాంటి స్టాల్స్ పెట్టినట్టు పోలీసులు గుర్తించారు. ఇటీవల కొద్ది రోజుల క్రితం షవర్మా తిని దాదాపు 20 మంది అస్వస్థతకు గురయ్యారు. హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అక్టోబర్ 22న యూసఫ్ గూడాలోని మండి రెస్టారెంట్‌లో ఈ తనిఖీలు నిర్వహించారు. పూర్తిగా అపరిశుభ్ర వాతావరణంలో వీటిని తయారు చేస్తున్నట్లు గుర్తించి నిర్వాహకులపై కేసు నమోదు చేశారు. మరో చోట అల్వాల్‌లో షవర్మా తిని మరి కొంతమంది అస్వస్థతకు గురయ్యారు.ఇలా హైదరాబాద్‌లోని చాలా ప్రాంతాల్లో ఫేమస్‌గా లభించే స్ట్రీట్ ఫుడ్‌లు తిని ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు. ఇలాంటి ఘటనలపై ఫుడ్ అండ్ సేఫ్టీ అధికారులు కఠినంగా వ్యవహరిస్తున్నారు.

## కాల్వలో వివస్త్రంగా యువతి మృతదేహం..

**15రోజులకు బయటపడ్డ దారుణం..!**

**స్థానిక నర్సరీల వద్ద మృతురాలి కుమారుడి స్నేహితులకు సంబంధించిన నల్లపూసల దండ, గాజులు, రుమాలు, పిన్నులు కనిపించాయి.**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మరో దారుణ సంఘటన వెలుగులోకి వచ్చింది. గంజాయి మత్తులో ఉన్న నలుగురు యువకులు ఓ మహిళపై లైంగిక దాడికి పాల్పడి, అత్యంత పాశవికంగా హత్యకు పాల్పడ్డారు. ఈ దారుణమైన సంఘటన తూర్పుగోదావరి జిల్లా కడియం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కడియం ప్రాంతంలో బుర్రిలంక నర్సరీలో ఓ



వివాహిత పనిచేస్తుంది. పనులు ముగించుకుని వెళ్తుండగా దారుణం జరిగింది. ఈ ఘటనకు పాల్పడ్డ యువకులంతా 28 ఏళ్ల లోపు యుకులే కావడం విశేషం. అక్టోబర్ 15 వ తేదీన నర్సరీ లో పని ముగించుకుని ఇంటికి వెళ్తోంది. సాయంత్రం 5 గంటల ప్రాంతంలో గంజాయి సేవించి మత్తులో ఉన్న నలుగురు యువకుల కంటపడింది. వివాహితను బలవంతంగా చెట్ల పొదల్లోకి తీసుకువెళ్లిన యువకులు సామూహిక లైంగిక దాడికి పాల్పడ్డారు. అనంతరం మహిళను అత్యంత దారుణంగా హత్య చేసి, పక్కనే ఉన్న కాలువలో పడేశారని పోలీసులు తెలిపారు. అయితే, అక్టోబర్ 15న చొప్పెల్ల లాకుల వద్ద అనుమానాస్పద స్థితిలో మహిళ మృతదేహం కాలువలో లభించింది. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు సంఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు మహిళ మృతదేహానికి స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం చేయించారు. ఈ రిపోర్ట్‌లో ఆమెపై సామూహిక అత్యాచారం జరిగినట్లు తేలింది. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. దీంతో ఈ ఘాతుకానికి పాల్పడ్డ నిందితులను సాంకేతిక ఆధారాలతో గుర్తించారు. బుర్రిలంకకు యేసులోకి జయప్రసాద్, వెలుబుడి ప్రవీణ్, పొట్టిలంకకు చెందిన దాసరి సురేష్, లను నిందితులుగా గుర్తించి అరెస్టు చేశారు. వీరంతా మద్యం మత్తులో ఆమెపై క్రూరంగా లైంగిక దాడికి పాల్పడి, ఆ తర్వాత హతమార్చారని తేలింది. స్థానిక నర్సరీల వద్ద మృతురాలి కుమారుడి స్నేహితులకు సంబంధించిన నల్లపూసల దండ, గాజులు, రుమాలు, పిన్నులు కనిపించాయి. ఈ ఘటన జరిగినప్పటి నుంచి నర్సరీల్లో పనులకు హాజరవ్వని వారి ఎవరన్న దానిపై పోలీసులు ఆరా తీశారు. దేవర యేసు పేరు తెరపైకి వచ్చింది. అతడు తెలిపిన వివరాలతో మిగతా ముగ్గురిని అరెస్ట్ చేశారు పోలీసులు. నలుగురిని గురువారం(అక్టోబర్ 31) రిమాండ్‌కు తరలించామని డీఎస్పీ భవ్యకిశోర్ తెలిపారు. నిందితులు నిత్యం గంజాయి, మద్యం మత్తులో ఉంటారని స్థానికులు, పోలీసులు చెబుతున్నారు. యేసు పథకం ప్రకారం తన స్నేహితులతో కలిసి ఈ దారుణానికి పాల్పడినట్లు పోలీసులు నిర్ధారించారు. హత్యకు గురైన వివాహిత ఒరిస్సా రాష్ట్రానికి చెందిన మహిళా(42) కుటుంబ సభ్యులను పరామర్శించారు స్థానిక ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి. కడియం లో ఇలాంటి సంస్కృతి లేదని, గంజాయి విచ్చలవిడిగా తీసుకోవడం వలన ఎలాంటి ఘటన జరిగాయన్నా ఎమ్మెల్యే. నిందితులు ఎంతటి వారైనా జైలులో నుండి బయటకు రాకుండా చేస్తానన్నారు బుచ్చయ్య చౌదరి. అనాథలుగా మిగిలిన బాధితురాలి కుమారుడు, కూతురిని ప్రభుత్వం అన్ని విధాలు ఆదుకుంటుందన్నారు ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి. అత్యాచారం వచ్చే ఘటన రాజకీయ రంగు పులుకుంది%ా%. 15 రోజుల తర్వాత విషయం బయటకు రావడంతో నేతలు బాధితులకు ఇంటికి పరామర్శికి వెళ్తున్నారు. ఈ క్రమంలోనే మహిళ కుటుంబాన్ని వైసీపీ నేతలు పరామర్శించారు. అత్యాచారం హత్యకు గురైన కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు మాజీమంత్రి చెల్లుబోయిన వేణు, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా. బాధిత కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఇదిలావుంటే, ఒడిశాలోని పర్లాఖెముండి ప్రాంతానికి చెందిన దంపతులు చాలా కాలం క్రితం కడియం మండలంలోని బుర్రిలంక గ్రామానికి వచ్చి, నర్సరీల్లో కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అక్టోబరు 15న వివాహిత నర్సరీలో పనులు ముగించుకొని సాయంత్రం ఇంటికి వెళ్తుండగా.. బుర్రిలంకకు చెందిన దేవర యేసు (26), వెలుబుడి ప్రవీణ్ (21), లోకిన జయప్రసాద్ (19), పొట్టిలంకకు చెందిన దాసరి సురేష్ (22) అడ్డుకుని బలవంతం చేశారు. బాధితురాలు ప్రతిఘటించడంతో సమీపంలోని మొక్కల్లోకి లాక్కెళ్లి తువ్వాలును నోట్లో కుక్కారు. చేతులు, కాళ్లు పట్టుకుని ముక్కు మూసేయడంతో ఆమె స్పృహ కోల్పోయింది. నిందితులు పలుమార్లు అఘాయిత్యానికి పాల్పడినట్లు పోలీసుల విచారణలో తెలిసింది. మృతదేహాన్ని సమీపంలోని పంటకాలువలో పడేసినట్లు వెల్లడైంది. మహిళ మృతి దేహానికి నిర్వహించిన పోస్టుమార్టం రిపోర్ట్ ఆధారంగా అత్యాచారం చేసి హత్య చేసినట్లుగా నిర్ధారణ అయ్యింది. ఈ మేరకు నిందితులు నలుగురిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు.

## ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం

# మోపటం తగదు: సిపిఐ

**దేవనకొండ నవంబర్ 02 సూర్య న్యూస్:** రాష్ట్ర ప్రజలపై 6,072 కోట్ల విద్యుత్ చార్జీల భారం మోపడాన్ని విరమించుకొని ఆభారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని సిపిఐ జిల్లా



ప్రధాన కార్యదర్శి బి .గిడ్డయ్య, మదిలేటి శెట్టి, నరసరావు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 2022 - 23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇంధన, విద్యు త్ కొనుగోలు సర్దుబాటు చార్జీలు 8014 కోట్లు వసూలు చేసేందుకు అనుమతి ఇవ్వాలని, ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి డిస్కంలు ప్రతిపాదించాయని వారు తెలిపారు. లేనిపక్షంలో వామపక్ష పార్టీలను కలుపుకొని ఉద్యమానికి సన్నద్ధం కాకతప్పదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు నరసింహులు, వెంకటేశ్వర్లు, ప్రజాసంఘాల నాయకులు కృష్ణ, బజారి, రాజశేఖర్, రామాంజనేయులు, వీరస్వామి, భాస్కర్, వీరాంజి తదితరులు పాల్గొన్నారు.

## ఇజ్రాయిల్ పాలస్తీన యుద్ధం పై

# భారత ప్రభుత్వం స్పందించాలి

**దేవనకొండ నవంబర్ 02 సూర్య న్యూస్:** ఇజ్రాయిల్ పాలస్తీన యుద్ధం పై భారత ప్రభుత్వం వెంటనే స్పందించాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర డిమాండ్



చేశారు. మండల కమిటీ ఆధ్వర్యంలో డివైఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని మండల కార్యదర్శి శ్రీనివాసులు అధ్యక్షతన జెండావిష్కరణ కార్యక్రమం జరిగింది. కార్యక్ర మానికి హాజరైన డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర జండా ఆవిష్కరణ చేసి అనంతరం మాట్లాడారు. నేడు ప్రపంచవ్యాప్తంగా యుద్ధం పేరుతో అమాయక ప్రజల ప్రాణాలు సామ్రాజ్యవాద దేశాలు బలి తీసుకుంటున్నాయని అన్నారు. ఇజ్రాయిల్ పాలస్తీన పై ఘోరమైన దాడులు చేస్తూ పసిపిల్లలను పొట్టన పెట్టుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. మెజార్టీగా ప్రజల ప్రాణాలను కోల్పోతున్న బలహీనమైన దేశం వైపు ప్రపంచ దేశాలు నిలవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల నాయకులు చిన్న, వీరేంద్ర,శివ, రవితేజ, సుధాకర్, రవి, కృష్ణ, తేజ, శంకర్, హరి,తదితరులు పాల్గొన్నారు.

## కేవీకే వ్యవసాయ క్షేత్రంలో

# నవంబర్ నెల ప్రణాళిక

**జగ్గయ్యపేట నవంబర్ 02 సూర్య న్యూస్ :** వ్యవసాయ పరిశోధన స్థానం (కేవీకే) గరికపాడు, ఎన్టీఆర్ జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నవంబర్ నెలలో వివిధ



పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి శిక్షణ మరియు సందర్శన కార్యాచరణ కార్యక్రమం శనివారం కేవీకే లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎస్ కృష్ణంరాజు నవంబర్ నెలలో వరి, ప్రత్తి, మిర్చి, పసుపు మరియు అపరాలలో ఆశించే పురుగులు మరియు వాటి తెగులు వాటి యాజమాన్యం పద్ధతుల మీద ఎన్టీఆర్ జిల్లాలోని వ్యవసాయ మరియు ఉద్యానవన శాఖఅధికారులకు వివరించారు.. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా వ్యవసాయ అధికారి నాగమనమ్మ మాట్లాడుతూ రబీ పంట బీమా 20204- 25 గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం, గరికపాడు సమన్వయకర్త డాక్టర్ కే అచ్యుత రాజు మాట్లాడుతూ సామూహిక ప్రథమ శ్రేణి ప్రదర్శన, ఆపరాలు మరియు నూనె గింజల ఆవశ్యకత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు ,ఎన్టీఆర్ జిల్లా సహాయ వ్యవసాయ అధికారులు, వ్యవసాయ అధికారులు , ఉద్యానవన అధికారులు, విస్తరణ అధికారులు పాల్గొన్నారు.ఌ

# యురేనియం వార్..

### కప్పట్రాళ్ల స్టేజి వద్ద ఉద్రిక్తత



**దేవనకొండ నవంబర్0 2 సూర్య న్యూస్:** మండల పరిధిలోని కప్పట్రాళ్ల స్టేజి వద్ద ఉద్రిక్తత చోటచేసుకుంది. యురేనియం తవ్వకాలపై గ్రామస్తులు నిరసనకు దిగి రోడ్డుపై బైఠాయించారు. దీంతో బళ్లారి-కర్నూలు రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి. నిరసన తెలుపుతున్న ప్రజలకు మద్దతుగా ఎమ్మెల్యే విరుపాక్షి ధర్నాలో పాల్గొన్నారు. రక్షిత అటవీ ప్రాంతం కప్పట్రాళ్ల, పి.కోటకొండ, చెల్లెలచెలిమల, గుండ్లకొండ, మాదాపురం గ్రామల పరిధిలో విస్తరించి ఉంది. తమ గ్రామాల పరిధిలో ఎలాంటి తవ్వకాలు జరపొద్దని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. లేదంటే భవిష్యత్తులో తీవ్ర పరిమాణాలు ఎదుర్కొంటారని ప్రభుత్వాన్ని వారి డిమాండ్ చేశారు.

## ప్రజల గుండెల్లో నిలిచిపోయిన బీవీ మోహన్ రెడ్డి

**ఎమ్మిగనూరు టౌన్ నవంబర్ 02 సూర్య న్యూస్** ప్రజల గుండెల్లో మాజీ మంత్రివర్యులు స్వర్గీయ బీవీ మోహన్ రెడ్డి చెరగని ముద్రగ నిలిచిపోయారని టీడీపీ నాయకులు



కార్యకర్తలు పేర్కొన్నారు. టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు స్వర్గీయ మాజీ మంత్రి బీవీ మోహన్ రెడ్డి 75వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాయకులు కార్యకర్తలు బీవీ మోహన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి, అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలు తదితరులు మాట్లాడుతూ ఎమ్మెల్యే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి ఎమ్మిగనూరు రూపు రేఖలే మార్చేసిన ఘనత బీవీ మోహన్ రెడ్డి గారికే దక్కుతుందన్నారు. ఆయన అడుగుజాడల్లోనే తనయుడు ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి గారు అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. బీవీ మోహన్ రెడ్డి ఆశ సాధన తోనే ప్రతి ఒక్కరు ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కీర్తి శేషులు,ఎర్రన్నాయుడు పార్టీకి చేసిన సేవలు అమోఘం

### ఎన్టీఆర్ జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం

**విజయవాడ నవంబర్ 02 సూర్య న్యూస్ :** విజయవాడ ఆటోనగర్ లోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా ఎర్రన్నాయుడు వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది కీర్తి శేషులు, మాజీ కేంద్రమంత్రి దివంగత కింజరపు ఎర్రన్నాయ్నుడు 12వ వర్ధంతి కార్యక్రమాన్ని విజయవాడ ఆటోనగర్ లోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఎన్టీఆర్ జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి నెట్టెం రఘురాం ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత ఎర్రన్నాయ్నుడు చిత్రపటానికి జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురాం, రాష్ట్ర బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి పూలవూలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఎన్టీఆర్ జిల్లాపార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం మాట్లాడుతూ ఎర్రన్నాయుడు నాకు మంచి మిత్రుడు, మేమిద్దం కూడా చాలా సంవత్సరాలు మొట్టమొదట పార్టీ పెట్టినప్పటి నుండి ఎమ్మెల్యేలుగా, ఆ తరువాత నేను మంత్రి, ఆయన ఎంపీ, కేంద్ర మంత్రిగా ఎన్నో సంవత్సరాలు అనేకమైనటువంటి కమిటీల్లో సభ్యులుగా సన్నిహితులుగా మేము పనిచేయటం జరిగిందన్నారు, తెలుగుదేశం పార్టీకి ఎర్రన్నాయుడు నిజంగా లేకపోవటం చాలా పెద్ద లోటు, ఎందుకంటే అంత గొప్ప పాత్రని పార్టీ యొక్క అభివృద్ధికి ఆయన నిర్వహించంటం జరిగింది, నేడు ఆయన వర్ధంతి సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో మిత్రులందరం నివాళులర్పించాము, ఎప్పటికీ కూడా తెలుగుదేశం పార్టీ రాజకీయ రంగంలో ఉన్నంత కాలం ఆయన పార్టీకి



చేసినటువంటి సేవ అనేది ఎప్పటికీ గుర్తుంటుంది, అనేకమైన అభివృద్ధికర కార్యక్రమాలు ఆయన కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రిగా కొన్ని వేల గ్రామాలకు ఆయన మంచినీటి సౌకర్యాన్ని, రోడ్ల సౌకర్యాన్ని కల్పించటం జరిగింది, అతికొద్దికాలం ఉన్నా కూడా ఆయన ఆ రకంగా మంచి పేరు, గుర్తింపు ప్రజల్లో రావటం జరిగింది, ఆ రకంగా పార్టీకి ఎంతో మేలు చేశారు, దాన్ని మనం గుర్తుచేసుకుని ఆయన చేసిన కృషికి ఈ రోజు జిల్లా కార్యాలయంలో ఘనమైన.నివాళులర్పించినట్లు తెలిపారు.రాష్ట్ర బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి మాట్లాడుతూ పార్లమెంట్ సభ్యునిగా, కేంద్ర వుంత్రిగా, పొలిట్‌బ్యూరో సభ్యునిగా రాష్ట్రానికి విశేష సేవలనందించిన కీ?శే ఎర్రన్నాయ్నుడు ని తెలుగుదేశం పార్టీ నాయుకులు, శ్రేణులు ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటారని అన్నారు, ఎర్రన్నాయ్నుడు ఉమ్మడి కృష్ణాజిల్లాకు చేసిన సేవలు వురువలేనివని, రాష్ట్రంలో పార్టీకి ఎక్కడ ఇబ్బందులు కలిగినా, ఏ సవుస్య ఎదురైనా ఎర్రన్నాయ్నుడు అక్కడ ఉండి పరిష్కరించేవారని కొనియూడారు, బీసీల అభ్యున్నతి కోసం ఎర్రన్నాయుడు చేసిన సేవలు మరువరానివని స్మరించారు. ఎర్రన్నాయ్నుడు పార్టీకి చేసిన సేవలను స్మరించుకుంటూ ఘన.నివాళు లర్పిస్తున్నామన్నారు, పార్టీ శ్రేణులు ఎర్రన్నాయ్నుడు అడుగుజాడల్లో పయణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్, రాష్ట్ర పార్టీ కార్యదర్శి గన్నే ప్రసాద్, కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి, నాయకులు మరుపిళ్ల తిరుమలేష్, కోగంటి రామారావు, శొంటి శివరామ్‌ప్రసాద్ గౌడ్, గొల్లపూడి నాగేశ్వరరావు, కాకు మల్లికార్జున యాదవ్, పొన్నం రవికుమార్, బత్తుల దుర్గారావు, కోడూరు ఆంజనేయవాసు, వీరంకి కుటుంబరావు, గుమ్మడి వెంకటేశ్వరరావు, బెజవాడ నజీర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీకి గండి కొడుతున్న

# రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు

**పామిడి నవంబర్ 02 సూర్య న్యూస్** మండల పరిధిలో వెంకటేష్ కాలువ గ్రామ సమీపంలో రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు పంచాయతీ కి ఆదాయానికి గండి కొడుతూ ఏ



మాత్రం పర్మిషన్ లేకుండా మూడు ఎకరాల్లో ఎవరు అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరించి ప్రజలను నిలువు దోపిడీ చేయడానికి ప్లాట్లు వేసి వ్యాపారాలు చేస్తున్నారని ఆ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వివరాలు వెళితే అక్కడ సుప్రసిద్ధ దేవాలయాలు కణములో పెద్దమ్మ ఎరితాత దేవాలయాలకు మధ్యలో మూడు ఎకరాల భూమి కొనుగోలు చేసి ఏమాత్రం అనుమతులు లేకుండా ఇస్తారాజ్యంగా వ్యవహరించి ప్లాట్లు వేసి ప్రజల సొమ్ము దోచేయడానికి వ్యాపారస్తులు ఆడిందే ఆట పాడిందే పాటల వ్యవహరిస్తున్నారు. ఎందుకంటే అక్కడ పుణ్యక్షేత్రం ఉన్నందువలన ధర ఎక్కువ చేసి అమ్ముకుంటే డబ్బులు సంపాదించొచ్చని వ్యాపారస్తులు వెంచర్ వేశారు ఇంత జరుగుతున్న ఏమాత్రం సమాచారం సర్పంచుకు గాని సెక్రెటరీ గాని తెలియకుండా ప్లాట్లు వ్యాపారాలు చేస్తున్నారంటే ప్రభుత్వ సొమ్మును గండి కొట్టడానికి ఎలా ఉన్నారో చెప్పకనే అర్థమవుతుంది ఇప్పటికైనా పై అధికారులు స్పందించి పంచాయతీ అభివృద్ధి సహకరించి అనుమతులు తీసుకొని పంచాయతీ అభివృద్ధి కి సహకరించాలని ప్రజలు కోరుతున్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చిన క్లాప్ డ్రైవర్స్

### 9వ రోజు కొనసాగుతున్న క్లాప్ డ్రైవర్ల ఆందోళన

**కాకినాడ బ్యూరో నవంబర్ 02 సూర్య న్యూస్** క్లాప్ డ్రైవర్స్ బకాయి జీతాలు చెల్లించాలని కోరుతూ 9వ రోజు ఆందోళన కొనసాగించారు. 9వ రోజు ఆందోళనలో భాగంగా భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చి తమ నిరసనను




వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా సిఐటియు కాకినాడ నగర కన్వీనర్ మలక వెంకటరమణ మాట్లాడుతూ క్లాప్ వాహన డ్రైవరులు బకాయి జీతాలు చెల్లించాలని కోరుతూ 9 రోజుల నుంచి ఆందోళన చేస్తూ మున్సిపల్ అధికారులకు, జిల్లా అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా సమస్య పరిష్కారం కోసం ఏమాత్రం కృషి చేయలేదని అందుచేతనే జీవం ఉన్న మనుషులకు విన్నవించుకుంటే సమస్య పరిష్కారం కావట్లేదని జీవంలేని శిలా విగ్రహానికి వినతి పత్రం ఇచ్చి మా సమస్యలు పరిష్కరించండి మహాప్రభో అని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి వినతిపత్రం ఇచ్చి వేడుకున్నారు. కార్మిక హక్కులు కల్పించడం కోసం బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా కార్మికులు ఎన్నో హక్కులు పొందారని ఆ హక్కులను కూడా ఇప్పుడున్న ప్రభుత్వాలు, అధికారులు కార్మికులకి దక్కకుండా చేస్తున్నారని అన్నారు. ఈ నిరసన ద్వారానన్న అధికారులు స్పందించి తక్షణమే బకాయి జీతాలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇస్మాయిల్, సంతోష్, దుర్గాప్రసాద్, దుర్గ బాబు, కొండబాబు, రామకృష్ణ, శ్రీను, అప్పన్న, రమణ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులను అభినందించిన ఎమ్మెల్యే తాతయ్య

**జగ్గయ్యపేట నవంబర్ 02 సూర్యన్యూస్** పట్టణానికి చెందిన వరుణ్ సాత్విక్,రాజేష్ లు ఆంధ్ర రాష్ట్ర అండర్ 19 మల్టీ డేస్ క్రికెట్ జట్టుకుఎంపికయ్యారు. శనివారం జగ్గయ్యపేట




జి.వి.జె బాయ్స్ హైస్కూల్లో బివి సాగర్ మెమోరియల్ స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ లో నెట్స్ వద్దకు వెళ్లి వారిని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అభినందించారు. బీసీసీఐ ఆల్ ఇండియా కూచ్ బీహారి ట్రోఫీ నవంబర్ 6 తేదీ నుండి డిసెంబర్ 6 వరకు జరుగునుంది. ఈ ట్రోఫీలో ఆంధ్ర జట్టుకు వరుణ్ సాత్విక్ (బ్యాట్), రాజేష్ (ఆఫ్ స్పిన్నర్) గాను ఆడతారని కోచ్ రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు, మున్సిపల్ కమిషనర్ రామ్మోహన్రావు, పట్టణ తెలుగుదేశం పార్టీ సెక్రెటరీ మైనేని రాధాకృష్ణ, సుధీర్, జానీ, సూర సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ జిల్లా మహాసభలను

# జయప్రదం చేయండి

**దేవనకొండ నవంబర్0 2 సూర్య న్యూస్:** అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ కర్నూలు జిల్లా 30 వ మహాసభలు నవంబర్ 12,13 తేదీల్లో ఆదోని పట్టణంలో ఘనంగా



జరగబోతున్నాయని, విద్యార్థులు తరలివచ్చి జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.శరత్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు జిల్లా మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. జిల్లాలో విద్యారంగంలో నెలకొన్న సమస్యలపై ఈ మహాసభలలో చర్చించి,భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని,మహాసభలకు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని,జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కరపత్రాలు విడుదల చేసిన వారిలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్ష,కార్యదర్శులు మధు,భాస్కర్, మండల నాయకులు రామ్ చరణ్,రవి,బాలరాజు,భరత్ విద్యార్థినీ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడలో విలీనం -ఎన్నికల నిర్ణయం ప్రకటించాలి

### అసెంబ్లీ సమావేశాలకుముందుగా ప్రభుత్వం ప్రకటన చేయాలి : పౌరసంక్షేమసంఘం డిమాండ్

**కాకినాడ బ్యూరో నవంబర్ 02 సూర్య న్యూస్** కాకినాడనగర వ్యాప్తంగా పక్కా రోడ్ల నిర్మాణం చేపట్టాలని పౌరసంక్షేమసంఘం డిమాండ్ చేసింది. శిథిల రహదారులకు గత ప్రభుత్వంలోనూ ప్యాచ్ వర్కులుచేశారని కూటమి ప్రభుత్వం అదే పని చెప్పట్టడం తగదని పేర్కొన్నారు. 8విలీన గ్రామాల పెండింగ్ ప్రక్రియ పూర్తి చేయక ఎన్నికల నిర్వహణ లేక ఆర్థిక సంఘం నిధులు రూ.20కోట్లు వెనక్కి పోవడం దురదృష్టకర మయ్యిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పన్నులు చెల్లిసున్న స్థానిక ప్రభుత్వం కాకినాడ కార్పోరేషన్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ భవనాల పెండింగ్ ఆస్తిపన్ను, నీటిపన్ను,అపరాధ రుసుముతో రూ.62 కోట్లు వసూలు చేయడం లేదన్నారు. స్థానిక పన్నుల నుండి జీతాలు తీసుకుంటున్న అధికారులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు లోబడి కార్పోరేషన్ ఆదాయ వనరులు రాబట్టడం లేదన్నారు. మున్సిపల్ చట్టం లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ భవనాల ఆస్తిపన్నుకు ఎటువంటి మినహాయింపు లేదన్నారు. చెత్త పన్ను భారాన్ని రద్దు చేశామని ప్రకటించిన ప్రభుత్వం నిధులు కేటాయించకుండా ఆ భారాన్ని కార్పోరేషన్ పై వేయడం వలన ఆర్థిక భారం అధికమయ్యిందన్నారు. ప్రభుత్వ శాఖల పనులకు గత పదేళ్లుగా కాకినాడ నగరపాలక సంస్థ నిధులను




మళ్లించడం వలన రిటర్న్ లేకపోవడంతో స్థానిక ఖజానా ఖాళీ అయ్యిందన్నారు. స్మార్ట్ సిటీ పెండింగ్ ఫండ్స్ రూ. 250 కోట్లురాక పోవడం కాంట్రాక్టర్లు బకాయిలు రూ.200కోట్లు ఇవ్వక పోవడం ప్రభుత్వం వాడుకున్న రూ.220 కోట్లు వెనక్కి ఇవ్వక పోవడం చెత్త పన్ను భారం రూ.6.50కోట్లు పెరగడం వలన నగరం లో రోడ్లు డ్రెయిన్లు కల్వర్టు నిర్మించే అభివృద్ధి ప్రక్రియ నిలిచిపోయిందన్నారు. విలీన గ్రామాల పెండింగ్ ప్రక్రియ పూర్తిచేయకుంటే కాకినాడ ఎన్నికలు జరగకుంటే 2025-26 ఆర్థిక సంఘం నిధులు కూడా రావని భవిష్యత్ మరింత అంధకారం అయ్యే దుస్థితి వుందన్నారు. 5నెలలు కావస్తున్నా నిమ్మకు నీరెత్తినట్టుగా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుతగదన్నారు. విలీనం ఎన్నికల నిర్వహణపై నిర్ణయం తీసుకోవాలని పౌరసంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్ల పూడి రమణరాజు డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వలన న్యాయ పోరాటం ప్రజాందోళన చేపట్టాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. సిటీ ఎమ్మెల్యే రూరల్ ఎమ్మెల్యే ఎంపీ జిల్లా మంత్రి ఇన్ ఛార్జ్ మంత్రి ముఖ్యమంత్రి 'కాకినాడలో విలీనం- ఎన్నికల నిర్వహణపై' ప్రభుత్వ నిర్ణయాన్ని జాప్యం చేయకుండా అసెంబ్లీ సమావేశాలకు ముందుగా ప్రకటించాలన్నారు.

# రాష్ట్రంలో వేగంగా రోడ్ల మరమ్మత్తులు

## ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

**జగ్గయ్యపేట నవంబర్02 సూర్యన్యూస్ :** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా గుంతల మయంగా ఉన్న ఆర్ అండ్ బి రోడ్లను మరమ్మత్తులు చేసి ప్రజా ప్రయాణ




సౌకర్యానికి ఆటంకం లేకుండా చేస్తున్నదని స్థానిక ఎమ్మెల్యే శ్రీరాంరాజగోపాల్ (తాతయ్య) అన్నారు. శనివారం జగ్గయ్యపేట నియోజకవర్గం నందిగామ మండలం మాగల్లు గ్రామంలో నందిగామ జొన్నలగడ్డ రోడ్డు మరమ్మత్తు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో ప్రజలకు రోడ్డు మీదకు రావాలంటే భయం వేసే దుస్థితి. రాష్ట్రంలోని మెజార్టీ రోడ్లు అధ్వాన్నస్థితిలో ఉన్నాయి. ఏ రాష్ట్రమైనా ఆర్థికంగా సుస్థిరాభివృద్ధి సాధించాలన్నా, పరిశ్రమలు, పెట్టుబడులకు గమ్యస్థానంగా మారాలన్నా, ఆ రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనే కీలకం. అందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో రోడ్ల నిర్మాణంపై సమగ్ర ప్రణాళికతో అడుగులు వేస్తోంది. ప్రాధాన్యత క్రమంలో ఆయా రోడ్లకు సంబంధించిన పనులకు ఆమోదం తెలపడం, మరమ్మతులు చేయడం, కొత్త నిర్మాణాలు చేపట్టడం జరుగుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం

## బహుమతులు అందజేసిన మాజీ హోంమంత్రి వర్యులు

**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్ 02 సూర్య న్యూస్** పదవ తరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతులను మాజీ హోంమంత్రి వర్యులు వసంత



నాగేశ్వరరావు శనివారం అందజేశారు. మైలవరంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఈ కార్యక్రమం జరిగింది. సరస్వతి ఫౌండేషన్ నిర్వాహకులు కుడుముల తిమ్మారెడ్డి అండ్ సన్స్ ఆధ్వర్యంలో 'ప్రతిభ పురస్కార అవార్డ్స్' ను అందజేశారు. మైలవరం మండలంలో 2023-24 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.15వేల ప్రోత్సాహక నగదు బహుమతిని అందజేశారు. ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.10 వేలు, మరో 11 మందికి రూ.3,000 చొప్పున రూ.33 వేలు నగదు బహుమతిని అందజేశారు. మొత్తం 13 మంది విద్యార్థిని విద్యార్థులకు రూ.58 వేలను అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ హోం మంత్రివర్యులు వసంత నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని భవిష్యత్తులో ఉన్న స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రతిభ చూపించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు సమయస్ఫూర్తి, తెలివితేటలు కార్యదీక్ష పట్టుదల పోటీతత్వం కలిగి ఉండాలన్నారు. ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్న సరస్వతి ఫౌండేషన్ నిర్వాహకులు కుడుముల తిమ్మారెడ్డి అండ్ సన్స్ ను అభినందించారు. అనంతరం వసంత నాగేశ్వరరావు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి శ్రీ అక్కల రామ్మోహనరావు (గాంధీ) ఎన్డీఏ మహాకూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రసన్న ఆంజనేయ స్వామికి... కార్తీక మాస ప్రత్యేక పూజలు

**గుత్తి నవంబర్ 02 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని కరటికొండ గ్రామంలో బీసీ కాలనీలో వెలసిన ప్రసన్నాంజనేయ స్వామి కార్తిక తొలి శనివారం సందర్భంగా ప్రత్యేక



పూజలు నిర్వహించార. అర్చకులు సూర్యనారాయణ చేతుల మీద ఆంజనేయస్వామికి అభిషేకాలు చేసి వివిధ పూలమాలలతో తమల పాకులతో అలంకరించారు. అర్చనలు చేసి హారతులను సమర్పించారు. చల్లగా చూడమని ఆ ప్రసన్నాంజనేయ స్వామిని భక్తులు వేడుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని దర్శించి టెంకాయలు సమర్పించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. సాయంత్రం భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరిడికొండ గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు. కార్తీక మాసం సందర్భంగా ఆకు పూజ కట్టించుకునే భక్తులు అర్చకులు సూర్యనారాయణ అర్చకుడి ఫోన్ నెంబర్ 8686808119 సంప్రదించాలని తెలియజేశారు.

# బాల కార్మికులను పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరం : ఏఎల్ఓ మల్లేశ్వరరావు

**రాయవరం నవంబర్02 సూర్య న్యూస్:** కోనసీమ జిల్లా రాయవరం మండలం రాయవరం గ్రామ పరిధిలో మండపేట అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కాశి శివ



నాగమల్లేశ్వరరావు తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయవరం మండల పరిధిలో బాలకార్మికులను గుర్తించుటకు కార్మిక, పోలీస్, విద, ఐసిడిఎస్, జీకేఎల్, ఎన్జీవో శాఖ అధికారులతో ఒక బృందంగా ఏర్పడి తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఆయన అన్నారు. షాపు మరియు పారిశ్రామిక యాజమాన్యం వారిని కలిసి 18 సంవత్సరాల లోపు గల బాల, బాలికలను పనిలో పెట్టుకోవడం నేరమని అలా కాదని పనిచేయుటకు అనుమతించిన యెడల బాలకర్మిక చట్టం ప్రకారం జైలు శిక్ష మరియు జరిమానాకు భాద్యులు ఆగుదురని వివరించామన్నారు. బాల బాలికలు తప్పక చదువుకోవాలని సదుద్దేశంతో ఈ చట్టాన్ని రూపొందించారని ఈ చట్టం అతిక్రమించిన వారు ఎవరైనా సరే కఠిన చర్యలకు బాధ్యతని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వివిధ శాఖల మండల గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# పంచాయతీ స్థలాల ఆక్రమించిన వారు స్వచ్ఛందంగా ఖాళీ చేయండి

## నిబంధనలకు విరుద్ధంగా ప్రవహిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు

**పామిడి నవంబర్ 02 సూర్య న్యూస్** పట్టణంలో నూతనంగా బాధ్యతలు చేపట్టినటువంటి ఈవో గోపాల్ కనివిని ఎరుగని రీతిలో రోడ్డు విస్తరణ చేస్తుంటే కొంతమంది మాత్రం మాకు ఎక్కడ నోటీసు ఇవ్వలేదు మమ్మల్ని సంప్రదించలేదు మీరు ఎలా తీసేస్తారని గుసగుసలాడుతున్నారు వివరాల్లోకి వెళితే గత కొన్ని సంవత్సరాలు నుండి ఎద్దులపల్లి రోడ్డులో ఉన్న కాంప్లెక్స్ వారు ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఉన్న స్థలాల వారు పంచాయతీ స్థలాన్ని కొంతమంది ఆక్రమించి షెడ్లు బంకులు, బిల్డింగులు కట్టుకున్నారు ఇప్పుడు రోడ్డు విస్తీర్ణం అయితే అందరికీ మంచిదని గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం మండల ఇన్చార్జి ఈశ్వర్ ఆదేశాల మేరకు పామిడి పట్టణ ప్రజల కొరకు రోడ్డు వెడల్పు విస్తరణ చేస్తుంటే ఎద్దులపల్లి రోడ్డులో ఉన్నటువంటి కొంతమంది కాంప్లెక్స్ వారు దుకాణాల వారు మాకు ఎక్కడా నోటీసు ఇవ్వలేదు మీరు ఎలా తీసేస్తారు అంటున్నారు. అనంతరం ఈవో గోపాల్ మాట్లాడుతూ ఎవరే గాని పంచాయతీ స్థలాన్ని అక్రమించినవారు స్వచ్ఛందంగా మీరే





షెడ్లు తోపుడు పండ్లు పక్కకు తీసేస్తే మీకు అవసరం వచ్చినప్పుడు కచ్చితంగా ఎమ్మెల్యే గుమ్మనురు జయరాం చెప్పి మీకు మరోచోట లబ్ధి చేకూరేలా చెప్పి మీకు ఖచ్చితంగా సహకరిస్తాం అలా లేకుండా కొంతమంది పంచాయతీ సిబ్బందిపై నాపై లేనిపోని ఆరోపణలు చేసి ఎదుటివారిని బిల్డింగు తీసేయలేదు మా బిల్డింగ్లు ఎందుకు తీసేస్తున్నారని మాట్లాడేవారు ఎవరైనా పంచాయతీ కార్యాలయానికి వచ్చి మీ స్థలం సంబంధించి పత్రాలు ఇస్తే మీ స్థలంలో ఉన్న కాంప్లెక్స్ ఎక్కడా కూడా తీసేయ కుండా తగిన చర్యలు తీసుకుంటాం కానీ ఎందుకంటే చట్టం తన పని తన చేసుకొపోవడం ఖాయం పామిడి పట్టణంలో ఎవరే గాని మాకు బంధు వులు గాని స్నేహితులు గాని ఎవ్వరూ లేరు ఉన్న అలాంటి వారు పంచాయతీ స్థలాన్ని కబ్జా చేసి ఆక్రమించారని మా దృష్టికి తీసుకు వస్తే కచ్చితంగా అలాంటి వారికి న్యాయం చేసి పంచాయతీ స్థలాన్ని కాపాడి ప్రజలకు ఇబ్బందులు కడగకుండా ప్రజా శ్రేయస్సు కొరకే రోడ్డు విస్తీర్ణ చేయడం ఖాయమని తెలియజేశారు.

# రోడ్డు భద్రత చర్యలు గురించి... శ్రీ చైతన్య విద్యార్థులు భారీ ర్యాలీ

**దేవరపల్లి అక్టోబర్ 02సూర్య న్యూస్** శ్రీ చైతన్య పాఠశాల నందు రోడ్డు భద్రతా చర్యలు గూర్చి విద్యార్థులచే భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో ప్రిన్సిపాల్




ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కిషోర్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో జరుగుతున్న యాక్సిడెంట్స్ అనేవి రోడ్డు భద్రతా చర్యలు పాటించక పోవడం వల్లనే, కావున ప్రతీ ఒక్క విద్యార్థి రోడ్డు భద్రతా చర్యలు పాటిస్తూ మరియు కుటుంబ సభ్యులకు, మిత్రులకు వివరించాలి. ఇలా మీరు తెలియచెప్పడం ద్వారా మనం మన కుటుంబ సభ్యులను, మన సమాజాన్ని రోడ్డు ప్రమాదాల నుండి కొంత వరకు కాపాడుకోగలుగుతాం. ఈ ర్యాలీ లో ప్రీ ప్రైమరీ జోనల్ ఇంచార్జి షమ్మీ ప్రైమరీ జోనల ఇంచార్జి కవిత మేడం పాల్గొన్నారు. మరియు ఎ.జి.యం. పార్థసారథి మాట్లాడుతూ రోడ్డు భద్రతా చర్యలు పాటించడం ప్రతీ ఒక్కరి భాధ్యత కానీ ప్రస్తుత కాలంలో దానిని విస్మయిస్తున్నాం. మా యాజమాన్యం మా విద్యార్థులు సమాజానికి మళ్ళీ తమ భాధ్యతను గుర్తుచేస్తున్నందుకు మాకుచాలా ఆనందంగా ఉందని తెలిపారు.

# ఫైర్ స్టేషన్ స్థలాన్ని అభివృద్ధి పరచి ఫెన్సింగ్ వెయ్యాలి

## గుత్తి మునిసిపల్ మునిసిపల్ కమిషనర్ కు వినతి

**గుంతకల్లు/గుత్తి నవంబర్ 02 సూర్య న్యూస్ :** ఫైర్ స్టేషన్ స్థలాన్ని అభివృద్ధి పరచి ఫెన్సింగ్ వేయాలని గుత్తి మునిసిపల్ మునిసిపల్ కమిషనర్ జబ్బర్ మియా కు వినతి



పత్రన్ని అందజేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ ఐటీ విభాగం జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గుత్తి పట్టణంలోని మార్కెట్ యార్డ్ కి ఎదురుగా ఉన్న స్థలాన్ని ఇప్పటికే ఫైర్ స్టేషన్ కి తహసీల్దార్ కేటాయించారు. దానికి జిల్లా అగ్నిమాపక కేంద్రం అధికారి అనుమతులు ఇచ్చారు. కావున మిరుకుడా ఆ స్థలాన్ని అభివృద్ధి పరచి ఫెన్సింగ్ వేయాలని కోరారు. ఇప్పటికే పట్టణంలో అనేక ప్రభుత్వ స్థలాలు కబ్జాదారులు అక్రమించారు. కనుక వారినుండి కాపాడి ఫైర్ స్టేషన్ ఏర్పాటుకు కృషిచేయాలన్నారు. గత ప్రభుత్వం గుత్తి పట్టణంలో అగ్నిమాపక కేంద్ర ఏర్పాటుకు ముందుకొచ్చి స్థలాన్ని కేటాయించే సయంలో ఆలస్యం జరగడం వలన ప్రభుత్వం మారింది కనుక మార్కెట్ యార్డ్ ఎదురుగా ఉన్న స్థలాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి పరచి ఫెన్సింగ్ వేసి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవడంలో చొరవచుపాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు జ్ఞానేశ్వర్ రెడ్డి, సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

# శివ కేశవుల కటాక్షంతో ఈ ప్రాంతమంతా సుభిక్షంగా ఉండాలి

## కార్తీక మాస ప్రథమ రోజు రుద్రయాగం నిర్వహించిన టిటిడి బోర్డు సభ్యులు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దంపతులు

**కాకినాడ /జగ్గంపేట నవంబర్ 02 సూర్య న్యూస్** మండలం ఇర్రిపాక ఏలేరు నది తీరాన వేంచేసి ఉన్న భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి, శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర



స్వామి వారి దేవాలయాల వద్ద తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులు, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ మణి దంపతులు కార్తీక మాస ప్రథమ రోజు ద్వాదశ జ్యోతిర్లింగాలకు పంచా మృతాభిషేకం నిర్వహించి రుద్రాభిషేకం, రుద్ర యాగం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ శివ కేశవుల కటాక్షంతో ఈ ప్రాంతమంతా సుభిక్షంగా పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ కార్తీక మాసం తొలిరోజు ఈ యొక్క పూజా కార్యక్రమాలు నిర్వహించామని ఆ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు కూడా ఎప్పుడు నియోజకవర్గ ప్రజలందరికీ ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు మాజీ శాసనసభ్యులు వరుపుల సుబ్బారావు, ప్రత్తిపాడు జనసేన పార్టీ ఇన్చార్జి వరుపుల తమ్మయ్య బాబు, నవీన్ సతీమణి జ్యోతుల లక్ష్మీదేవి, జ్యోతుల నెహ్రూ కుమార్తె సునీత అల్లుడు తోట సర్వారాయుడు దంపతులు, మారిశెట్టి భద్రం, కుటమి నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు మరమ్మతులకు భూమి పూజ

## నియోజకవర్గ అభివృద్ధి కొరకు నిరంతరం పనిచేస్తా :ఎమ్మెల్యే గుమ్మునురు జయరాం

**పామిడి నవంబర్ 02 సూర్య న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎక్కడ చూసినా రోడ్లు గుంతల మయంగా ఉన్నాయి మనం అధికారంలోకి వచ్చిన వెంటనే గుంతలు ఉన్న రోడ్లు మరమ్మత్తులు కంపల్ చెట్లు తొలగింపు కార్యక్రమం చేపడతామని చెప్పారు అందులో భాగంగానే గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం చేతుల మీదుగా భూమి పూజ చేశారు. గుంతకల్లు గుత్తి పామిడి మండలంలో నీలూరు నుంచి పామిడి వరకు పామిడి నుంచి వజ్రకరూరు వరకు కంపచెట్లు తొలగించి రోడ్డు ఇరువైపులా ప్రజలకు ఏమాత్రం ఇబ్బంది కలిగించకుండా



ఉండేవిధంగా చర్యలు తీసుకొని మట్టి రోడ్లు గుంతలు లేకుండా చేయాలన్నారు ఎందుకంటే ఎన్నికల సమయంలో గుంతకల్లు నియోజకవర్గం లో అతి తక్కువ సమయంలోనే తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీలు కలిసి పనిచేసే ప్రజలకు మంచి జరుగుతున్న ఉద్దేశంతోనే ఓట్లు వేసి గెలిపించారు. ఎక్కడా కూడా ప్రజలకు ఇబ్బంది కలుగకుండా చేయాలనేదే ఎన్డీఏ కూటమి దేయమని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ బిజెపి పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మూల రాములకు బలి పాడ్యమి పూజలు







**మంత్రాలయం నవంబర్ 02 సూర్య న్యూస్** ప్రసిద్ధి పుణ్య క్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో శనివారం మూల రాములకు బలి పాద్యమి పూజలు శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్ర తీర్థుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా రాఘవేంద్ర స్వామి మూల బృందావణాన్ని కి అభిషేకం నిర్వహించి మంగళారతి సమర్పించారు. అనంతరం బ్రహ్మ కరార్చిత శ్రీ మూల రామునికి మరియు ఇతర సంస్థాన విగ్రహాలకు మహా అభిషేకం నిర్వహించారు. తదనంతరం శ్రీ స్వామీజీ శ్రీ మూల రామదేవరు, శ్రీ దిగ్విజయ రామదేవరు మరియు శ్రీ



జయరామదేవరులకు గంధాన్ని (గంధ లేపన) ప్రయోగించి, తరువాత సంస్థాన పూజను నిర్వహించారు. మహా అభిషేక అనేది సంవత్సరానికి రెండుసార్లు మాత్రమే నిర్వహించడం జరుగు తుందని పీఠాధిపతులు తెలిపారు. ఒకసారి శ్రీరామ నవమి సమయంలో కాగా మరొకసారి బలి పాద్యమి రోజున నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి ఆశీస్సులు పొందారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి

**పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత**

**పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించేందుకు మొక్కలు నాటాలి**

**విజయవాడ నవంబర్ 02 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం సెయింట్ జేవియర్ పాఠశాల ప్రిన్సిపాల్ కర్రీ విజయరాజు ఆధ్వర్యంలో విద్యార్థులచే



అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఆరో తరగతి నుండి పదో తరగతి చదువుకుంటున్న విద్యార్థుల పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పించే విధంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలంటూ, మొక్కల వలన కాలుష్యాన్ని నివారించ గలమని, ప్రతి ఒక్కరిలో అవగాహన కలిగి ఉండాలని, ఇంటికి ఒక మొక్క చొప్పున నాటితే పెరుగుతున్న కాలుష్యాన్ని నివారించవచ్చని విద్యార్థులు అవగాహన కల్పించే విధంగా ర్యాలీని నిర్వహించారు. ముందుగా ర్యాలీగా విద్యార్థులు సెయింట్ జేవియర్ పాఠశాల నుండి బయలుదేరి ఎంఈఓ పుష్పలత చే ఎంఈఓ కార్యాలయం వద్ద మొక్కలు నాటించారు. అనంతరం ఎంఈఓ కార్యాలయం నుండి ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీగా బయలుదేరి పోలీస్ స్టేషన్ ఆవరణంలో సీఐ చంద్రశేఖర్ చే మొక్కను నాటించారు. ఈ సందర్భంగా సిఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ భవిష్యత్తు తరానికి మీరే ఆదర్శంగా నిలవాలని, ప్రతి ఒక్కరు అవగాహన కల్పించే విధంగా విద్యార్థులు చదువుతోపాటు, అన్ని రంగాలలో తమదైన నైపుణ్యతను కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం ఎం ఇవో పుష్కల తో మాట్లాడుతూ సెయింట్ జేవియర్ పాఠశాల విద్యార్థులు ఈ కార్యక్రమం నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్ లో కాలుష్య నివారణకు మొక్కలు నాటాలని విద్యార్థులకు సూచించారు. సెంట్ జేవియర్ పాఠశాల యొక్క విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో ముందు ఉండటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క విద్యార్థిని అభినందించారు. కార్యక్రమంలో క్యాంపస్ ఇంచార్జ్ మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో అందుబాటులో ఉండే ఏదైనా రైస్ మిల్ ధాన్యం అమ్ముకునే అవకాశం

# శాసనసభ్యులు బత్తుల బలరాం

**తూర్పుగోదావరి/ రాజానగరం నవంబర్ 02 సూర్య న్యూస్:** సంపత్ నగరం గ్రామం లో రైతు సేవా కేంద్రం ప్రారంభోత్సవ సందర్భంగా రైతు సేవా కేంద్రం ను ప్రారంభించిన






రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ మాట్లాడుతూ రైతుల కోసం గిట్టుబాటు ధరలు కల్పించాలని, పండించిన ప్రతి గింజ కూడా కొనుగోలు చేస్తామని, రైతులకు కావలసిన పరికరాలు ధాన్యం సంచులు అవసరమైన మేరకు సకాలంలో అందిస్తామని, రైతును రాజుల బ్రతికేలా , రైతు కుటుబాలకు నష్టం వాటిల్లకుండా చూసే భాద్యత మన ప్రభుత్వం తరపున నేను తీసుకుంటున్నాను అని తెలియజేశారు. వర్షాకాలంలో ధాన్యం తడిచి రైతు నష్టపోకుండా సకాలంలో తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేసి ప్రభుత్వం తరపున రైతులను ఆదుకుంటామని అలాగే ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేస్తామని అలాగే గత ప్రభుత్వం ఇచ్చిన ధర కంటే ఇప్పుడు అధిక ధరకు కొనుగోలు చేసి రైతుల అభ్యున్నతికి పాటు పడే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని తెలియజేసారు. అదే విధంగా గతంలో ధాన్యం అమ్ముకోవడానికి ఎక్కడో దూరంగా ఉన్న రైస్ మిల్లులకు వెళ్లి అమ్ముకునేవారని కానీ నేడు మీకు దగ్గరగా అందుబాటులో ఉండే ఏదైనా రైస్ మిల్ నందు ధాన్యం అమ్ముకునే వెసులుబాటు కల్పించామని పేర్కొన్నారు. రైతులకు ఎప్పుడు ఏ కష్టమొచ్చినా నేను మా పార్టీ మీకు అండగా ఉంటానని ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

### మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా

# బీసీలకు అవకాశం కల్పించాలి

**టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి విజ్ఞప్తి చేసిన బీసీ నేత లింగంగౌడ్**


**మిర్యాలగూడ టౌన్ నవంబర్ 02 సూర్య న్యూస్:** మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా జనాభాలో సగానికి 55 శాతానికి పైగా ఉన్న బీసీలకు అవకాశం



కల్పించాలని కోరుతూ న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్సీ,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని కలిసి విజ్ఞప్తి చేసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా బీసీలకు అవకాశం రావడం లేదని నల్గొండ జిల్లాలో కేవలం ఒకే ఒక సామాజిక వర్గానికి గ్రామస్థాయి నుండి పార్లమెంట్ దాకా ప్రభుత్వ మరియు పార్టీ పదవులు దక్కుతున్నాయని మెజారిటీగా ఉన్న బీసీలకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన దగ్గర నుండి నేటి వరకు మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీకి చైర్మన్ గా 55 శాతానికి పైగా ఉన్న బీసీలకు అవకాశం రాలేదని ఈ దపా జనరల్ మహిళకు రిజర్వ్ అయినందున బీసీలకు అవకాశం కల్పించాలని కోరారు. గతంలో రెండుసార్లు జనరల్ స్థానాల్లో అగ్రకులాల వారికి అవకాశం కల్పించడం జరిగిందని. అంతేకాకుండా ఎస్సీలకు ఒకసారి ఎస్టీలకు ఒకసారి అవకాశం కల్పించారు గనుక ఈసారి జనరల్ మహిళలకు కేటాయించినందున జనరల్ మహిళ స్థానంలో బీసీలకు అవకాశం కల్పించి సామాజిక న్యాయం పాటించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## వేదాద్రి ఆలయంలో సామినేని దంపతుల ప్రత్యేక పూజలు

**జగ్గయ్యపేట నవంబర్ 02 సూర్యన్యూస్** జనసేన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను సతీమణి, సామినేని విమల భాను ఫౌండేషన్ ఛైర్మన్ సామినేని విమల భాను



జన్మదిన సందర్భంగా ప్రముఖ పుణ్య క్షేత్రమైన వేదాద్రిలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని సామినేని దంపతులు శనివారం దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనతరం వేదాద్రిలో ఉన్న ఎస్ వై ఎల్ ఎన్ ఎస్ సేవ ట్రస్ట్ వారు నిర్వహించే గోశాలను సందర్శించి అక్కడ శివాలయంలో పూజలో పాల్గొన్నారు. గోమాతకు ప్రత్యక పూజలు నిర్వహించారు. 500 గోవులకు సంవత్సర గ్రాసం విరాళముగా అందజేశారు. గోశాల నిర్వాహకులను ప్రత్యేకముగా శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గ జనసేన నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# గుంతలు లేని రోడ్లు సాధనగా ప్రభుత్వం ముందడుగు

## ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

**ఎన్టీఆర్ బ్యూరో నంబర్ 02 సూర్య న్యూస్** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా గుంతల మయంగా ఉన్న ఆర్ అండ్ బి రోడ్లను మరమ్మత్తులు చేసి ప్రజా ప్రయాణ సౌకర్యానికి ఆటంకం లేకుండా చేస్తున్న కార్యక్రమంలో భాగంగా శనివారం ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజక వర్గం నందిగామ మండలం మాగల్లు గ్రామంలో నందిగామ జొన్నలగడ్డ రోడ్డు మరమ్మత్తు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూగత వైసీపీ పాలనలో ప్రజలకు రోడ్డు మీదకు రావాలంటే భయం వేసే దుస్థితి గత ఐదేళ్లుగా దురదృష్టవశాత్తూ రాష్ట్రంలోని మెజార్టీ రోడ్లు అధ్వాన్నస్థితిలో ఉన్నాయి. ముఖ్యంగా ఏ రాష్ట్రమైనా ఆర్థికంగా సుస్థిరాభివృద్ధి సాధించాలన్నా పరిశ్రమలు పెట్టుబడులకు గమ్యస్థానంగా మారాలన్నా ఆ రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనే కీలకం అందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో రోడ్ల నిర్మాణంపై సమగ్ర ప్రణాళికతో అడుగులు వేస్తోంది ప్రాధాన్యత క్రమంలో ఆయా రోడ్లకు సంబంధించిన పనులకు ఆమోదం తెలపడం మరమ్మతులు చేయడం కొత్త నిర్మాణాలు



చేపట్టడం జరుగుతోందన్నారు అలాగే ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాష్ట్రంలో పూర్తిగా గుంతలమయంగా మారిపోయిన రోడ్లను గుంతల రహితంగా మార్చాలని ప్రభుత్వం విధాన నిర్ణయం తీసుకోవడంతో పాటు గత ప్రభుత్వంలో పెండింగ్ లో ఉన్న రూ 350 కోట్ల బిల్లులను తక్షణమే కాంట్రాక్టర్ లకు విడుదల చేయడం జరిగింది అన్నారు. గత 5 ఏళ్లుగా రాష్ట్రంలో గతుకుల, గుంతల రోడ్లతో ప్రజలు పడిన అవస్థలను దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన మెరుగైన రోడ్ల నిర్మాణమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోంది. అందుకు గుణంగా రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధి %డ% నిర్వహణ మౌలిక సదుపాయాల కల్పనలో భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని దేశ వ్యాప్తంగా అమలవుతున్న నూతన విధానాలపై, సరికొత్త టెక్నాలజీలపై సైతం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఇందులో భాగంగా రోడ్ల నిర్మాణం మరమ్మతుల్లో అధునాతన విధానాలు అవలంభించేందుకు ఇప్పటికే %హా=వీ% యూనివర్సిటీ, ఐఐటీ – తిరుపతి వంటి సంస్థల భాగస్వామ్యంతో పనిచేసేందుకు ఆర్ %డ% బీ శాఖ ఎంవోయూలు కుదుర్చుకోవడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### తెలుగుదేశం సభ్యత్వానికి

# ఎల్లెడలా ప్రజాదరణ

**44వ డివిజన్లో తెలుగుదేశం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో**

**టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా**

**విజయవాడ నవంబర్0 2 సూర్య న్యూస్ :** తెలుగుదేశం సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఎల్లెడలా మంచి ప్రజాదరణ కనబడుతోందని తెలుగుదేశం రాష్ట్ర అధికార ప్రతినిధి కే



నాగుల్ మీరా అన్నారు. శనివారం 44 డివిజన్లోని నాలుగు స్తంభాల సెంటర్ వద్ద 44వ డివిజన్ టిడిపి అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన తెలుగుదేశం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగుల్ మీరా మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుందని చెప్పారు. తెలుగుదేశం సభ్యత్వం పట్ల ప్రజల్లో మంచి ఆదరణ కనబడుతుందని చెప్పారు. తెలుగుదేశం పార్టీ అంటేనే బడుగు, బలహీన వర్గాల పార్టీగా గుర్తింపు పొందిందని, బలహీనవర్గాల నాయకులకు తెలుగుదేశం లోనే తగిన గుర్తింపు ఉందని ఆయన చెప్పారు. తెలుగుదేశం పార్టీ పశ్చిమ నియోజకవర్గం టిఎన్టియుసి గౌరవ అధ్యక్షులు కాండ్రేకుల రవీంద్ర మాట్లాడుతూ కేవలం 100 రూపాయల తెలుగుదేశం సభ్యత్వంతో ఐదు లక్షల రూపాయల బీమా లభిస్తుందని చెప్పారు. ఈ అవకాశాన్ని తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంను స్థానిక 44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి , 52 డివిజన్ కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి) ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మైలవరపు దుర్గారావు, బొడ్డుపల్లి లక్ష్మీ , క్లస్టర్ ఇంచార్జ్ బడుగు గణేష్ , డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ సింగ్, మాజీ కార్పొరేటర్ మంటి కోటేశ్వరావు, 40 డివిజన్ నాయకులు చిన్న సుబ్బయ్య, 44వ డివిజన్ తెలుగుదేశం పార్టీ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఎల్వోలకు రెండు సంవత్సరాల ఎన్నికల బెనిఫిట్స్ చెల్లించాలి

**-సిఐటియు జిల్లా నాయకులు సత్రపల్లి**

**మణుగూరు నవంబర్ 02 సూర్య న్యూస్:** ఎన్నికల్లో పనిచేసిన బూత్ లెవల్ అధికారులకు బెనిఫిట్స్ చెల్లించాలని సిఐటియు జిల్లా నాయకులు సత్రపల్లి సాంబశివరావు ఆధ్వర్యంలో



శనివారం తహశీల్దార్ రాఘవరెడ్డి కి వినతిపత్రాన్ని అందించారు. ఈ సంధర్భంగా సత్రపల్లి మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు, వివోఏలు వెలుగు మున్సిపాలిటీ సిబ్బంది ఎన్నికల విధుల్లో పనిచేసి రెండు సంవత్సరాలు గడుస్తున్న వాళ్లకి బెనిఫిట్స్ నేటికీ అందలేదన్నారు. సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిమిత్తం గత నెల 30న సర్వే ట్రైనింగ్ క్లాస్ ఏర్పాటు చేసి నవంబర్ ఒకటో తారీకు ఇంటింటికి స్టిక్కరింగ్ అంటించిన బృందానికి ఈరోజు నుంచి మీరు అవసరం లేదని వారిని అవమాన పరచడం చాలా దారుణమన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకురాలు శ్యామల, హేమలత, సుశీల, రమణ,యశోద విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డుపై గుంతలు పూడ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన

# ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు

**భూమి పూజ చేసిన- ఎమ్మెల్యే కాలవ**

**రాయదుర్గం నవంబర్02 సూర్య న్యూస్** రాష్ట్రంలో గుంతలు లేని రహదారుల నిర్మాణమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నట్లు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ




శ్రీనివాసులు పేర్కొన్నారు. ఇందులో భాగంగా శనివా రం రాయదుర్గం పట్టణం లోని బొడ్రాయి సమీపంలో రహదారుల మరమ్మత్తుల పనులకు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు భూమి పూజ చేశారు. వచ్చే సంక్రాంతి పండుగ లోపు గుంతలు లేని రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలని దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అడుగులు ముందుకు వేస్తున్నారని ఇందుకోసం రాయదుర్గం నియోజకవర్గం వర్గానికి సంబంధించి దాదాపు రూ. 300 కోట్లతో పనులను చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజల ప్రయాణానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యవంతంగా ఉండే విధంగా రహదారుల మరమ్మత్తు పనులు చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలు గతంలో ఎన్నడి లేని విధంగా అభివృద్ధిని సంక్షేమాన్ని చూడబోతున్నారని తెలిపారు. రూ. 70 వేల కోట్ల జాతీయ ప్రాజెక్టులు రాష్ట్రానికి రాబోతున్నట్లు తెలిపారు. ఒకవైపు రైల్వేలు మరోవైపు జాతీయ రహదారులు విస్తృతంగా ఆంధ్ర రాష్ట్రంలో అభివృద్ధి చెందబోతున్నట్లు తెలిపారు. రాయదుర్గం పట్టణంలోని అర్ధాంతరంగా ఆగి ఉన్న రెండు రైల్వే వంతెనలను సైతం పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పొరాళ్ళ శిల్ప, మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి, టిడిపి నేతలు టంకసాల హనుమంతు, పోరాళ్ల పురుషోత్తం, పూజారి తిప్పయ్య, టిడిపి పట్టణ అధ్యక్షులు పసుపులేటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి తెలంగాణ దిక్సూచిగా మారబోతోంది

**శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి**

**మిర్యాలగూడ నవంబర్0 2 సూర్య న్యూస్ :** నల్గొండ జిల్లా కేంద్రంలో డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్యఅతిథులుగా దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం,నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి,మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠా త్మకంగా





తీసుకున్న కుల గణన,సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు సంబంధించి చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఈ కుల గణన,సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ద్వారా మన తెలంగాణ రాష్ట్రం మన దేశానికి దిక్సూచిగా మారబోతోంది అన్నారు. ఇలాంటి గొప్ప నిర్ణయం తీసుకున్న ఘనత కేవలం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాత్రమే దక్కుతుంది అన్నారు. మన రాజ్యాంగం అమలు అయ్యి గడిసిన 75 సంవత్సరాల కాలంలో జనాభాలో,బడుగు బలహినవర్గాల జీవితాల్లో చాలా మార్పులు వచ్చినా, చట్టాల్లో మార్పులు రాలేదు అన్నారు. ఈ సర్వే ద్వారా సామాజికంగా,ఆర్థికంగా వెనుకబడిన బడుగు బలహీన వర్గాల వారికి తగిన న్యాయం జరుగుతుంది అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణీకుల భద్రతదృష్ట్యా మిషన్ పాట్ హోల్ ఫ్రీ ఏపీ

## వాహనదారులకు ఇబ్బందులు లేని ప్రయాణం : ఎమ్మెల్యే సత్యానందరావు

**ఆత్రేయపురం నవంబర్02 సూర్య న్యూస్:** ప్రయాణికుల భద్రత దృష్ట్యా మిషన్ పాట్ హెూల్ కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. తెలుగుదేశం, జనసేన,భాజపా కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ పాట్ హెూల్ ఫ్రీ ఏపీ(గుంతలు రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం) భాగంగా కొత్తపేట పలివెల – గంటి పల్లిపాలెం రహదారిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రోడ్ల బాగుకొరకు 826 కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో కూటమి ప్రభుత్వం మంజూరు చేసిందని చెప్పారు. వచ్చే జనవరి నాటికి గుంతలు రహిత రోడ్లను తీర్చి దిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొత్తపేట నియోజకవర్గానికి 5 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే చెప్పారు. పలివెల రోడ్డుకు 30 లక్షల రూపాయలు రోడ్డు మరమ్మత్తులకు మంజూరు అయ్యాయని వివరించారు. గత జగన్ ప్రభుత్వ నిర్లక్ష్యం,స్థానిక నాయకుల తీరుతో





నియోజకవర్గంలో రోడ్లు అధ్వానంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో ప్రయాణికులను దృష్టిలో పెట్టుకుని రహదారి ఇబ్బందులను తక్షణమే చక్కదిద్దేందుకు చర్యలు చేపట్టిందని సత్యానందరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాదే లక్ష్మి శ్రీనివాస్,కంఠంశెట్టి శ్రీనివాస్,చేవల జగన్నాధం,నల్ల రమణ,చీకరమెల్లి లవరాజు,ప్రత్తి అప్పు, గుత్తుల బుల్లియ్య తదితరులు పాల్గొన్నారు.

సూర్య

ఆదివారం 03 నవంబర్, 2024

## పేట రూరల్ పరిధిలో
# హెచ్చరిక బోర్డుల ఏర్పాటు

**చిలకలూరిపేట నవంబర్ 02సూర్య న్యూస్ :** రూరల్ పరిధిలో ప్రమాదాలు జరిగే ప్రాంతాలు గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నట్లు చిలకలూరిపేట గ్రామీణ సీఐ




సుబ్బానాయుడు శనివారం రాత్రి తెలిపారు. మండలంలోని కోమటి నేని వారి పాలెం గ్రామంలో బస్ స్టాప్ సెంటర్ వద్ద రోడ్డుకు ఇరువైపులా ప్రమాద హెచ్చరిక బోర్డులను ప్రమాదాలు జరిగే ప్రాంతాల వద్ద సీఐతో పాటు ఎస్సై అనిల్ హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయించారు. వాహనదారులు ఎవరైనా అతివేయంగా నడిపిన లేదా మద్యం సేవించి వాహనాలు నడిపిన పోలీసు వారు కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు.

# ఘనంగా ఆర్డిటి పండుగ కార్యక్రమం

**హిందూపురం నవంబర్0 2సూర్య న్యూస్** నియోజకవర్గం పరిధిలోని లేపాక్షి ఆర్ డి టీ కార్యాలయం లొ శనివారంఆర్ డి టీ పండుగ జరిగింది.ఈ సందర్భంగా ఆర్ డి టీ ఏ



టీ ల్ జయచంద్ర రెడ్డి మాట్లాడుతూ పిల్లల్లోని నైపుణ్యాలను బయటకు తీయడానికి ఇలాంటి కార్యక్రమాలు ప్రతి సంవత్సరము నిర్వహిస్తుంటా మని ఆయన తెలియజేశారు. పిక్చర్ పెయింటింగ్ ముగ్గులు ప్రకృతిలో దొరికేటువంటి వస్తువులతో బొమ్మల చేయడం. రైటింగ్ రాయడం. పేపర్ కటింగ్. బంక మట్టితో బొమ్మలు చేయడం. ఇలాంటివన్నీ పిల్లల్లోని నైపుణ్యతను బయట తీయడానికి నిర్వహిస్తుంటాము అన్నారు.ప్రస్తుతం నిర్వహించిన పోటీలలో గెలుపొందిన పిల్లలకు బహుమతులు ప్రధానము చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఆర్ డి టీ సిబ్బంది లక్ష్మీనారాయణ,చెన్నారెడ్డి, నరసింహమూర్తి, శోభ, లింగమ్మ, నాగమణితదితరులు పాల్గొన్నారు.

## వేదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న
# సామినేని దంపతులు

**వేదాద్రి గో శాల సందర్శన గో మాతకు ప్రత్యక పూజలు**

**500 గోవులకు సంవత్సర గ్రాసం విరాళముగా అందజేత**



**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్ 02 సూర్య న్యూస్** జనసేన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను సతీమణి సామినేని విమల భాను ఫౌండేషన్ ఛైర్మన్ సామినేని విమల భాను జన్మదిన సందర్భంగా ప్రముఖ పుణ్య క్షేత్రమైన వేదాద్రి నందు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనతరం వేదాద్రి లో గల S.Y.L.N.S.సేవ ట్రస్ట్ వారు నిర్వహించే గోశాలను సందర్శించి అక్కడ శివాలయం నందు పూజలో పాల్గొని గో మాతకు ప్రత్యక పూజలు నిర్వహించారు. 500 గోవులకు సంవత్సర గ్రాసం విరాళముగా అందజేశారు గోశాల నిర్వాహకులను ప్రత్యేకముగా శాలువాతో సత్కరించి అభినదించారు.జగ్గయ్యపేట నియోజకవర్గ జనసేననాయకులుకార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.

## 67వ కామన్వెల్త్ పార్లమెంటరీ కాన్ఫరెన్స్ కి
# ఎం పీ పురందేశ్వరి ఆస్ట్రేలియా పయనం

**కాన్ఫరెన్స్(సిపిసి)లో 50కి పైగా దేశాల ప్రతినిధులు హాజరు**

**రాజమహేంద్రవరం (సిటీ) నవంబరు 02: సూర్య న్యూస్ :** కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ ( సిపిఎ) ఇండియా రీజియన్ స్టీరింగ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యురాలు,



మహిళా పార్లమెంటేరియన్లు, స్టీరింగ్ కమిటీకి ఛైర్‌పర్సన్ కూడా అయిన రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ఆస్ట్రేలియా బయలుదేరి వెళ్లారు. ఆస్ట్రేలియాలో జరిగే 67 వ కామన్వెల్త్ పార్లమెంటరీ కాన్ఫరెన్స్(సిపిసి)లో 50కి పైగా దేశాల నుంచి ప్రతినిధులు హాజరవుతుండగా, మన దేశం నుండి ఎంపీ పురందేశ్వరి పాల్గొంటున్నారు. ప్రపంచంలో మహిళలు ఎదుర్కొనే వివిధ సమస్యలపై సిపిసిలో చర్చించడంతో పాటు మహిళల ప్రాతినిధ్యం పెంపు తదితర సమస్యలపై చర్చలు ఉంటాయి. బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలుగా, బిజెపి సభ్యత్వ నమోదుకు సంబంధించి కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాల ఇంఛార్జిగా వ్యవహరిస్తున్న ఎంపీ పురందేశ్వరిని కామన్వెల్త్ మహిళా పార్లమెంటరీ స్టీరింగ్ కమిటీ చైర్ పర్సన్ గా, నియమిస్తూ లోక్ సభ స్పీకర్ ఓ బిర్లా ఉత్తర్వులు ఇచ్చిన సంగతి తెల్సిందే. ఈనెల 10వ తేదీ వరకు ఆస్ట్రేలియాలో జరిగే సమావేశాల్లో పాల్గొని, 11 వ తేదీన మనదేశానికి తిరిగి చేరుకుంటారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

**ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య**

**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్ 02 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గం నందిగామ మండలంలో వివిధ గ్రామాల నుండి సీఎం సహాయ నిధికి అప్లై చేసుకున్న



వారికి సహాయ నిధి నుండి మంజూరు కాబడిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానికులతో కలిసి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ ప్రజలు అనారోగ్యాల పాలై ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకోలేని పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరమని అన్నారు.ఆపదలో ఉన్న ఎన్నో కుటుంబాలను సీఎం సహాయ నిధి ఆపద్బాంధవునిగా ఆదుకుంటుందని మానవత దృక్పథంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నారన్నారు. బాధితులు అవసరమైన సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య సూచించారు ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆకలి కేకలు మీకు పట్టవా

**కళాశాలలో మధ్యాహ్నం భోజనం ప్రారంభించాలి**

**పెద్ద ఎత్తున తాసిల్దార్ ముందు నిరసన వ్యక్తం చేసిన విద్యార్థులు**







**రాయదుర్గం నవంబర్ 02 సూర్య న్యూస్** రాష్ట్రంలో జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని పునః ప్రారంభించాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు హనుమంతరాయుడు తో కలిసి జిల్లా కోశాధికారి డిమాండ్ చేశారు.శనివారం రాయదుర్గం పట్టణంలోని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం భోజనం పథకాన్ని ప్రారంభించాలని విద్యార్థులతో కలిసి, తాసిల్దార్ కార్యాలయంలో ధర్నా నిర్వహించారు. తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో ప్రభుత్వ కళాశాలలో మధ్యాహ్న భోజనం ప్రారంభించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు యువగళం పాదయాత్రలో ప్రస్తుత ఐటి శాఖ మంత్రిగా ఉన్న నారా లోకేష్ బాబు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కోరారు. ఇదే మన అనంతపురం జిల్లాలో తాడిపత్రి నియోజకవర్గం లో తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి తన సొంత నిధులతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించాలని అదే స్ఫూర్తితో మన జిల్లాలో ఉన్న అన్ని నియోజకవర్గాలలో ఎమ్మెల్యేలు జోక్యం చేసుకొని మధ్యాహ్న భోజనం పథకాన్ని పున ప్రారంభించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా భారీ నిరసనలు భారీ ర్యాలీలు చేపడతామని అవసరమైతే సీఎం క్యాంపు కార్యాలయ ముట్టడికి వెనకడబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు హనుమంతరాయుడు, జిల్లా కార్యదర్శి కుల్లాయి స్వామి, జిల్లా కోశాధికారి ఆంజనేయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామ సడక్ మరియు నా బార్డ్ ద్వారా
# వచ్చే నిధులపై చర్చించిన ఎమ్మెల్యే నల్లమిల్లి

**బిక్కవోలు నవంబర్02 సూర్య న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బిక్కవోలు పంచాయతీరాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ యింజనీర్



కార్యాలయంలో పంచాయతీరాజ్ అధికారులతో స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన కు సంబంధించి నియోజకవర్గంలో ఏఏ రోడ్లు ప్రతిపాదించవచ్చు, అదే విధంగా నాబార్డ్ కు సంబంధించి నియోజకవర్గంలో ఏఏ రోడ్లు ప్రతిపాదించవచ్చు అనే దానిపై చర్చించి,కేంద్రం నుండి నిధులు రాబట్టే ప్రయత్నంలో భాగంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు.ఈ సమావేశంలో పంచాయతీరాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ యింజనీర్ అచ్యుతరామారెడ్డి,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ యింజనీర్, పి ఐ యు (పి.ఆర్ ప్రాజెక్ట్స్ )పి.వి శాస్త్రి, ఎంపీడీఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ
# ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమ ఆహ్వానం

**మహబూబాబాద్ నవంబర్ 02 సూర్య న్యూస్:-** నూతనంగా ఎన్నికైన ఇల్లందు వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు కలిసి బయ్యారం ప్రాథమిక



వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు మూల మధుకర్ రెడ్డి కి ఇల్లందు మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార మహెూత్సవ కార్యక్రమ ఆహ్వాన పత్రిక అందించారు. అనంతరం నూతనంగా ఎన్నికై రేపు ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేయబోతున్న బానోత్ రాంబాబు ని బయ్యారం సింగల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి వారి కార్యాలయంలో సాల్వాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం రోజున సాయంత్రం 5.30 గంటలకు ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి వ్యవసాయ, సహకార %ు% చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, రాష్ట్ర సమాచార, రెవెన్యూ %ు% గృహనిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇల్లందు శాసనసభ సభ్యులు కోరం కనకయ్య, హాజరుకానున్నారు. కావున ఇదే మన అందరికీ ఆహ్వానంగా స్వీకరించి ఆదివారం ఇల్లందులో జరగబోయే వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార మహెూత్సవానికి బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు,పార్టీ మండల, గ్రామ స్థాయి నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు ప్రతి ఒక్కరు తప్పకుండా హాజరు కావాలని వారు కోరారు.

## అత్యంత భక్తిశ్రద్ధలతో ముగిసిన
# తితిదే ధార్మిక కార్యక్రమాలు

**డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే**

**దొర్నిపాడు నవంబర్ 02సూర్య న్యూస్ :** తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో దొర్నిపాడు మండలం, భాగ్యనగరం గ్రామంలో వెలసిన శ్రీ రామాలయం నందు గత ఐదు రోజులుగా జరుగుతున్న ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు, స్థానిక మహిళలచే కుంకుమార్చన మరియు గోపూజ కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ముగిశాయి. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్య నిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, ధర్మ ప్రచార మండలి సభ్యులు టి. వి. వీరాంజనేయ రావు, ఆలయ ధర్మకర్త వీరగంధం బ్రహ్మయ్య, అర్చకులు వారణాసి ప్రసాద్ శర్మ, గోపాల కృష్ణయ్య, నరసింహ, కోయ పుల్లయ్య నాయుడు, వేణు గోపాల్ రెడ్డి, శారదమ్మ, సీతమ్మ, పార్వతి, భాగ్యమ్మ, ఉమ, అక్షరమ్మతోపాటు పెద్ద సంఖ్యలో మాతృమూర్తులు పాల్గొన్నారు.





## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని
# ప్రారంభించిన ఎమ్మెల్యే నల్లమిల్లి

**బిక్కవోలు నవంబర్ 02 సూర్య న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలబద్రపురం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు శనివారం



స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చేతుల మీదగా ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ రైతులు పండించే ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేయాలని ప్రయత్నంలో ఎన్డీఏ కూ టమి ప్రభుత్వం ఉందని ఆయన అన్నారు అంతేకా కుండా గత ప్రభుత్వ కాలంలో ప్రతి వ్యవస్థను అస్తవ్యస్తం చేశారని వ్యవస్థలను సరిదిద్దే ప్రయత్నంలో మా నాయకుడు చంద్రబాబు నాయుడు నిమగ్నమై ఉన్నారన్న విషయాన్ని అక్కడ జగన్మోహన్ రెడ్డి ఇక్కడ సూర్యనారాయణ రెడ్డి గ్రహించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బిక్కవోలు మండల మరియు బలబద్రపుర గ్రామ ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం సభ్యత్వానికి ఎల్లెడలా ప్రజాదరణ

**44వ డివిజన్లో తెలుగుదేశం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా**

**విజయవాడ నవంబర్ 02 సూర్య న్యూస్** తెలుగుదేశం సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఎల్లెడలా మంచి ప్రజాదరణ కనబడుతోందని తెలుగుదేశం రాష్ట్ర అధికార ప్రతినిధి కే నాగుల్ మీరా అన్నారు. శనివారం 44 డివిజన్లోని నాలుగు స్తంభాల సెంటర్ వద్ద 44వ డివిజన్ టిడిపి అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన తెలుగుదేశం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగుల్ మీరా మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుందని చెప్పారు. తెలుగుదేశం సభ్యత్వం పట్ల ప్రజల్లో మంచి ఆదరణ కనబడుతుందని చెప్పారు. తెలుగుదేశం పార్టీ అంటేనే బడుగు, బలహీన వర్గాల పార్టీగా గుర్తింపు పొందిందని,




బలహీనవర్గాల నాయకులకు తెలుగుదేశం లోనే తగిన గుర్తింపు ఉందని ఆయన చెప్పారు. తెలుగుదేశం పార్టీ పశ్చిమ నియోజకవర్గం టిఎన్టియుసి గౌరవ అధ్యక్షులు కాండ్రేకుల రవీంద్ర మాట్లాడుతూ కేవలం 100 రూపాయల తెలుగుదేశం సభ్యత్వంతో ఐదు లక్షల రూపాయల బీమా లభిస్తుందని చెప్పారు. ఈ అవకాశాన్ని తెలుగు దేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వినియోగించు కోవాలని ఆయన కోరారు.ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంను స్థానిక 44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి , 52 డివిజన్ కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి) ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మైలవరపు దుర్గారావు, బొడ్డుపల్లి లక్ష్మీ , క్లస్టర్ ఇంచార్జ్ బడుగు గణేష్ , డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ సింగ్, మాజీ కార్పొరేటర్ మంటి కోటేశ్వరావు, 40 డివిజన్ నాయకులు చిన్న సుబ్బయ్య, 44వ డివిజన్ తెలుగుదేశం పార్టీ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బెంగాలీ లు జరుపు కొనే దీపావళి
# భారతీయ సంస్కృతి ఉట్టి పడుతుంది

: ఎస్ వి దంపతులు



**కర్నూలు నవంబర్ 02సూర్య న్యూస్** మాజీ ఎమ్మెల్యే మరియు కర్నూలు జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు ఎస్ వి.మోహన్ రెడ్డి గారు మరియు ఉమ్మడి కర్నూలు జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ మాజీ అధ్యక్షురాలు ఎస్వి విజయ మనోహరి నగరం లోని బెంగాలీ సోదరులు జరుపుకొనే దీపావళి వేడుకల పూజా కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలోని వ్యాపార సంస్థల్లో చాలామంది దీపావళిని ఎంతో ఉత్సాహంతో జరుపుకుంటారని తెలిపారు. బెంగాలీలు తమ సంస్కృతి ని గొప్పగా వ్యాప్తి చేస్తారు అని కొనియాడారు వారి వెంట వైస్సార్సీపీ నాయకులు మరియు ఎస్ వి యూత్ పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష్మీ చెన్నకేశవ స్వామి పల్లకి ఊరేగింపు



**దేవనకొండ నవంబర్ 02 సూర్యన్యూస్:** మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో లక్ష్మీ చెన్నకేశవ స్వామి పల్లకి కల్యాణోత్సవం పురోహితులు పురేంద్ర స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ స్వామివారికి అభిషేకం కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించామని స్వామివారి పల్లకి ఊరేగింపుగా మేళ తాళాల నడుమ గ్రామ భక్తులందరూ పాల్గొని విజయవంతంగా నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు, పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గుంతలు లేని రోడ్లు కార్యక్రమాన్ని ప్రారంభించిన
# ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**గత ప్రభుత్వం రోడ్లను పూర్తిగా నిర్వీర్యం చేసింది**

**ఎక్కడ చూసినా గుంతల రోడ్లు దర్శనమిస్తున్నాయి**

**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్ 02 సూర్య న్యూస్** నందిగామ నియోజకవర్గంలో రోడ్ల మరమ్మతులకు కూటమి ప్రభుత్వం రూ.800 కోట్లు కేటాయించింది కూటమి ప్రభుత్వం



నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉంది ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి ప్రభుత్వంలో ఏపీలో రోడ్లకు మహర్దశ కల్పిస్తామని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వ్యాఖ్యానించారు. చందర్లపాడు మండలం చందర్లపాడు పొక్కునూరు ప్రధాన రహదారి మరమ్మతులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ వచ్చే సంక్రాంతి నాటికి రూ. 800 కోట్లతో గుంతల రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. సాక్షి ప్రకటనలకు ఖర్చుపెట్టిన రూ.300 కోట్లు కూడా కనీసం రోడ్లకు జగన్ ప్రభుత్వం ఖర్చు పెట్టలేదని ఆరోపించారు. గత ఐదేళ్ల పాలనలో అధ్వాన రోడ్లతో ప్రమాదాలకు గురై ఆస్పత్రి పాలవడం వాహన మరమ్మతులకు జేబులు గుల్లవడం చూశామని అన్నారు. జగన్ పాలనలో మ్యాప్‌ని చూసి కాకుండా గుంతల రోడ్లను చూసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గుర్తించే స్థాయికి జగన్ దిగజార్చారని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలు పాల్గొన్నారు.

## గత ఐదేళ్లలో ఒక్క గుంత పూడ్చిన దాఖలాలు లేవు

**ఇప్పుడు మేము శ్రీకారం చుట్టాం**

**మిషన్ పాటోల్ ఫ్రీ ఏపీలో భాగంగా రాపాక, కోటి కేశ్వరం వద్ద గుంతలు పూడ్చివేత**

**శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ**

**తూర్పుగోదావరి /సీతానగరం నవంబర్ 02 సూర్య న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి సాధించిందని ఇందులో భాగంగా రహదారులను





మెరుగుపరిచే విధంగా చర్యలు చేపట్టిందని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ తెలియజేశారు. శనివారం సాయంత్రం "మిషన్ పాటోల్ ఫ్రీ ఏపీ" కార్యక్రమం రాపాక, కోటి కేశ్వరం వద్ద పూడ్చి వేయడంతో పాటు నగరంలో రోడ్ల పై గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ నిత్యం వాహనాలతో రద్దీగా ఉండి, భారీ వర్షాల వలన గుంతలు ఏర్పడిన రహదారులను ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయకపోతే వాహన చోదకులు ప్రాణాలను కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని, ఇందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం ప్రజా శ్రేయస్సు, వారి సంక్షేమం దృష్ట్యా కూటమి ప్రభుత్వం రాజానగరం నియోజకవర్గ పరిధిలో ఎక్కడా కూడా రహదారులు గుంతలు లేకుండా ఉంచే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. గత ప్రభుత్వం ఇటువంటి సమస్యపై దృష్టి సారించలేదని, దీనివలన వాహన చోదకులు ప్రణాలను కోల్పోయి వారి కుటుంబాలు వీధిన పడే దుస్థితి వచ్చిందని ఆయన అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలువలోనే రోడ్ల పైన ఎక్కడ గుంతలు, ఎత్తు పల్లాలతో అధ్వానంగా ఉన్నాయో వాటిని గుర్తించి వాటి మరమ్మత్తుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి తమ ప్రభుత్వం లక్ష్యమని ఆ దిశగా ముందుకు వెళుతున్నామని అన్నారు. ప్రభుత్వం ప్రతి అంశాన్ని కూలంకుషంగా పరిశీలించి ప్రజానీకానికి ఏ విధంగా మేలు చేయాలని సదుద్దేశంతోనే ఉన్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ పార్టీ నాయకులు, ఆర్ అండ్ బి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఎఫ్ ఐసభ్యత్వ నమోదు కార్యక్రమం



**హిందూపురంనవంబర్ 02 సూర్య న్యూస్** స్థానిక పట్టణంలోని ప్రభుత్వ గర్ల్స్ పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం ఎస్ ఎఫ్ ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్నిఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐజిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి ఒక్కరు ఎస్ ఫ్ ఐ సభ్యత్వం తీసుకోని సంఘం ను బలోపేతం చేయాలని, భవిషత్ లొ విద్యార్థు ఎదురుకొనే సమస్య ల పై పోరాటం చేయడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమం లో పాలిటెక్నీకల్ విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# గుట్టలు స్వాహా కథనంపై స్పందన

**నామా మాత్రంగా మందలించి వదిలివేసిన తహాశీల్దార్..!**

**మణుగూరు నవంబర్ 02 సూర్య న్యూస్:** అడ్డగోలు తవ్వకాలు..అక్రమార్కుల బరితెగింపుతో కొండలు కరిగిపోతున్నాయి. పచ్చని పంట పొలాలు పాడవుతున్నాయి.. రోడ్లు ఛిద్రం కావడంతో పాటుకొన్ని చోట్ల ప్రజల ప్రాణాలు పోతున్న పరిస్థితి. ఇంతజరుగుతున్నా ఇదేమిటని అడిగే పరిస్థితే కనిపించడంలేదు. నిబంధనలకు పాతరేసి..ప్రకృతి సంపదను కొల్లగొడుతూ గుట్టలు స్వాహా చేస్తున్నా.. మణుగూరు మండలంలోని, సాంబయి గూడెం, రామానుజ వరం గ్రామంలో సాగుతున్న గ్రావెల్ అక్రమ దందాపై సూర్య వెలుగు జాతీయ తెలుగు దినపత్రికలో వెలువడినప్రత్యేక కథనం పై తహాశీల్దార్







రాఘవరెడ్డి స్పందించారు. మండలంలోని రామానుజవరం రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 853 లోని గుట్టను అభివృద్ధి పేరుతో అనుమతులు లేకుండా స్వాహా చేస్తున్నారని శుక్రవారం కథనం వెలువడడంతో తహాశీల్దార్ రాఘవరెడ్డి తన సిబ్బందిని శనివారం మధ్యాహ్నం ఘటన స్థలానికి పంపించి గ్రావెల్ రవాణాను నిలుపుదల చేశారు. గత వారం రోజులుగా బహిరంగంగా ఎటువంటి అనుమతులు లేకుండా గ్రావెల్ అక్రమంగా రవాణా చేస్తున్న మాఫియాకు రెవెన్యూ అధికారులు ఎలాంటి చలానాలు విధించకుండా నామామాత్రంగా మందలించి వదిలివేయడం పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## రక్తదాన సహాయ కార్యక్రమాల్లో
# యువత ముందు ఉండాలి

**జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ హరిప్రసాద్ యాదవ్**


**గుంతకల్లు నవంబర్ 02 సూర్య న్యూస్ :** పట్టణంలోని శ్రీ భ్రమరాంబిక జూనియర్ కళాశాల నందు విద్యార్థులకు రక్తదానంపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ హరిప్రసాద్ యాదవ్ పాల్గొన్నారు. ఆయన ప్రసంగిస్తూ అన్ని దానాల్లోకెల్లా రక్తదానం మిన్న అని అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందక చాలామంది ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయని రక్తం కోసం ఎదురుచూసే వారి కోసం మేమున్నామని భరోసా ఇవ్వవలసిన బాధ్యత ఎంతైనా ఉందని విద్యార్థులు 18 సంవత్సరాలు నిండిన తర్వాత ప్రతి మూడు నెలకొకసారి స్వచ్ఛందంగా రక్తదానం చేయొచ్చునని 10 లక్షల యూనిట్లు రక్తం అవసరం అవుతుండగా కేవలం నాలుగు లక్షల యూనిట్లు మాత్రమే బ్లడ్ బ్యాంకుల్లో అందుబాటులో ఉంటుందని రక్తదానంపై ఉన్న అనుమానాలు అపోహలను విడనాడి యువతి యువకులు రక్తదానానికి సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ధీరజ్, ప్రిన్సిపల్ వీరేష్, జనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకులు చంద్రశేఖర్, మిమిక్రీ కళాకారుడు లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాలను తనిఖీ చేసిన
# మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా

**గుత్తి నవంబర్ 02 సూర్య న్యూస్** గుత్తి అర్బన్ సచివాలయాల తనిఖీ నిర్వహణలో భాగంగా స్థానిక 9వ సచివాలయమును సందర్శించిన మునిసిపల్ కమీషనర్ కమీషనర్



జబ్బార్ మియా ఈ సందర్భంగా కమీషనర్ సచివాలయ సిబ్బందికి అదేశాలుగా02వ తేదీ నాడు 100% పించను పంపిణీ చేయవలసినదిగా సూచించారు. జాబ్ చార్ట్ ప్రకారం రోజువారీ విధులలో ప్రోగ్రెస్ ను మెరుగుదల చేస్తూ ప్రాపర్టీ ట్యాక్స్ 2024-25 ను 100 % పూర్తి చేయవలసినది ఆదేశించారు. బయోమెట్రిక్ అటెండెన్సు, మూమెంట్ రిజిస్టర్, వర్క్ డన్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. పించను పంపిణీ ప్రోగ్రెస్ లో భాగంగా చనిపోయిన లబ్ధిదారులు, హాస్పిటల్స్ యందు అత్యవసర చికిత్స పొందుతూ సమయానికి రాలేకపోయిన వారు మరియు ఇతర ప్రాంతాలలో పించను సమయానికి అందుబాటులో లేనివారు మినహా 100% కు గాను 99.20 % పించను పంపిణీ చేశామని కమీషనర్ జబ్బార్ మియా ఈ ప్రకటన ద్వారా తెలియజేశారు.

## చిన్నారులకు బియ్యం నిత్యావసర సరుకులు
# పంపిణీ కార్యక్రమం

**దుత్తలూరు నవంబర్ 02 సూర్య న్యూస్** మండలంలోని ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ వారు బుచ్చిరెడ్డిపాలెం మండలం న్యూ రామచంద్రపురం గ్రామంలో మహిమ



వర్షిప్ చర్చ్ ఆవరణంలో చిన్నారులకు నిత్యావసర సరుకులు, బియ్యం పంపిణీ చేయడం జరిగింది .ఈ సందర్భంగా పి ఎడ్వర్డ్ మాట్లాడుతూ, పాస్టర్ జాషువా డానియల్ సండే స్కూల్ చిన్న పిల్లలు, పేద పిల్లలు, అనాథ పిల్లలు ఉన్నారని, వారికి నిత్యవసరుకుల బియ్యం ఇవ్వాల్సిందిగా ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ సంప్రదించగా, వారి కోరిక మేరకు శనివారం చిన్నారులకు బియ్యం నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. అనంతరం చిన్న వయసు నుంచి విద్యార్థులు చక్కగా చదువుకోవాలని, మంచి భవిష్యత్తు ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ
# నమోదు కార్యక్రమం

**హిందూపురం నవంబర్ 02 సూర్య న్యూస్** స్థానిక శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాలతోశనివారం హిందూపురం మున్సిపాలిటీ 32వ వార్డు అహమద్ నగర్ లో ఘనంగా




టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం 100 రూపాయలు చెల్లించి తీసుకుంటే 5 లక్షల ప్రమాద బీమా, పిల్లల చదువుకి ఆర్థిక సాయం, నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించనున్నారు, ప్రతి ఒక్కరు తప్పకుండా టీడీపీ సభ్యత్వం నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శిలు సురేంద్ర , బాలాజీ,మాజీ కౌన్సిలర్ వెంకటేష్ వార్డు కౌన్సిలర్ బాబు, రాజు, సాదిక్, ఐటీడీపీ అసెంబ్లీ అధ్యక్షులు నజీర్, అహమద్,పట్టణ ఐటీడీపీ అధ్యక్షులు శ్రీనివాస నాయుడు,ఐటీడీపీ వార్డు ఇంచార్జి %దీ% రామకృష్ణ,షబ్బీర్ అలీ,అబు,ఐటీడీపీ సభ్యులు సాదిక్, తిరుమలేష్, మంజు,లోకేష్, శ్రీనివాస్, నవీన్, టీడీపీ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బాధితుడికి అండగా నిలచిన సిపిఎం పార్టీ

**బాధితుడికి న్యాయం జరిగే వరకూ పోరాటం ఆగదు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జి ఓబులు**

**రాయదుర్గం నవంబర్ 02 సూర్య న్యూస్** ఈ రోజుల్లో కూడా పెత్తందారుల వ్యవస్థ నడుపుతున్న పెత్తందారుడు, దౌర్జన్యపరులు అయిన గంధాల తార్నాథ్ రెడ్డి మరియు ఆయన అనుచరులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి బాధితుడు బండి అశోక్ కు న్యాయం జరిగే వరకు మా పోరాటం మారదని సిపిఎం రాష్ట్ర నాయకులు జి.ఓబులు అన్నారు. డి హీరెహల్ మండలం, గోడిసెలపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 241 %ఇ%/2 లో కబ్జాకు గురైన రైతు బండి అశోక్ కు సంబంధించిన భూమిని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జీ ఓబులు పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జి ఓబులు మాట్లాడుతూ, బండి అశోక్ సర్వహక్కులు కలిగిన భూమిని దౌర్జన్యంగా గొడిసెలపల్లి గ్రామానికి చెందిన గంధాల తార్నాథరెడ్డి మరియు తన అనుచరుడు బండి భీమిరెడ్డి లు కలిసి అక్రమంగా ఆక్రమించుకొని, గంధాల తార్నాథ రెడ్డికి ఉన్నటువంటి పది ఎకరాల పొలానికి నీటిని సరఫరా చేసుకోవడం కోసం బండి అశోక్ కు సంబంధించిన 60 సెంట్లు భూమిలో నీటి కుంట ను అక్రమంగా దౌర్జన్యంగా త్రవ్వడం జరిగిందని, ఈ దౌర్జన్యాన్ని, అక్రమాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని మండిపడ్డారు. ఇదివరకే రైతు అశోక్ తన పొలానికి సంబంధించి సర్వే చేయాలంటూ గత రెండు సంవత్సరాల క్రితం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో విన్నవించుకున్నారని, ఈ విషయంపై సర్వే అధికారులు దాదాపు ఐదారు సార్లు సర్వే చేయడానికి వచ్చి పెత్తందారులు, దౌర్జన్యపరులు అయినటువంటి గంధాల తార్నాథరెడ్డి, బండి భీమిరెడ్డిల యొక్క బెదిరింపులకు భయపడి సర్వే అధికారులు వెనకకు వెళ్లడం జరిగిందని, దీంతో రైతు బండి అశోక్ జిల్లా కలెక్టర్ ని ఆశ్రయించారని, కలెక్టర్ చొరవతో సర్వే అధికారులు స్పందించి తన పొలానికి సంబంధించి సర్వే చేయడం జరిగిందని, ఈ సర్వేలో పెత్తందారుడు దౌర్జన్యపరులు అక్రమణదారులు అయినటువంటి తార్నాథరెడ్డి, బండి భీమిరెడ్డిలు ఆక్రమించుకున్న భూమి బండి అశోక్ కు చెందినదని తేల్చి చెప్పడం జరిగిందని. ఆ తర్వాత కూడా సంవత్సరకాలం తర్వాత కూడా బండి అశోకు




సంబంధించిన భూమిని తనకు అప్పచెప్పకుండా అధికారులు తాస్తారం చేస్తూ రావడంలో ఆంతర్యం ఏమిటని రెవెన్యూ అధికారులను ప్రశ్నించారు. రెవెన్యూ అధికారులు ఇంతకాలం అశోక్ కు సంబంధించిన భూమిని తనకు అప్పగించగా పోవడానికి కారణం బండి అశోక్ కు చెందిన భూమిని అక్రమంగా ఆక్రమించుకున్నటువంటి గంధాల తార్నాథ్ రెడ్డి స్వాధీనం చేసుకోవడానికి తిరిగి తన ప్రయత్నాలను పోలీసుల, రెవెన్యూ అధికారుల ద్వారా చేస్తూ ఉన్నాడని అందులో భాగంగానే గురువారం రోజున బండి అశోక్ ను పోలీస్ స్టేషన్ కు పిలిపించి స్వయాన డీ.హీరేహళ్ మండల ఎస్సై దౌర్జన్యపరులు, అక్రమన్నదారులు అయినటువంటి గంధాల తార్నాథ్ రెడ్డి, బండి భీమిరెడ్డిలకు వత్తాసు పలుకుతూ, బాధితుడైన బండి అశోక్ ను బెదిరింపు పద్ధతిలో భయపెట్టి తొందరలో అక్రమణదారులు ఆక్రమించుకున్న భూమి సమస్యను పరిష్కారం చేసుకోవాలని ఎస్ఐ చెప్పడం సరైనది కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితుడైన బండి అశోక్ కు రక్షణ కల్పించాల్సినటువంటి ఎస్ఐ గంధాల తార్నాథరెడ్డి, బండి భీమిరెడ్డికి మద్దతుగా వ్యవహరించడం సరైనది కాదని ఈ విషయంలో ఎస్సై వ్యవహరించిన తీరుపై అవసరమైతే ఎస్పీ వరకు కూడా ఎస్సై పై ఫిర్యాదు చేస్తామని తెలియజేశారు. సంవత్సరాలుగా బండి అశోక్ భూమిని ఆక్రమించుకొని స్వాధీనం చేసుకొని వేల ట్రాక్టర్ల మట్టినంత కూడా తన పొలానికి అడ్డుకట్టగా వేసుకున్నారని, బండి అశోక్ కు చెందిన భూమిలో తవ్వినటువంటి నీటి కుంటను పూడ్చాల్సిన బాధ్యత గంధాల తార్నాథరెడ్డి మరియు ఆయన అనుచరుడైనటువంటి బండి భీమిరెడ్డిదే నని తెలిపారు, బండి అశోకు కు చెందిన భూమిలో గ్రంధాల తార్నాథరెడ్డి తవ్వినటువంటి నీటి గుంతను పూడ్చుకోవాలంటే బాధితుడు దాదాపు లక్షల రూపాయలను ఖర్చు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, కావున ఈ నీటి గుంతను అక్రమదారులైన గ్రంథాల తార్నాథరెడ్డి, భీమిరెడ్డిలే పూడ్చాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి తక్షణమే బాధితుడైన బండి అశోక్ కు చెందిన భూమిని అక్రమంగా, దౌర్జన్యంగా ఆక్రమించుకున్న గంధాల తార్నాథరెడ్డి, బండి భీమిరెడ్డి లపై తక్షణం చట్టపరమైన చర్యలు తీసుకోని బండి అశోక్ భూమిలో తవ్వినటువంటి నీతి గుంతను పూడ్చి బండి అశోక్ కు రక్షణ కల్పించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తోందని, బండి అశోకు న్యాయం జరగకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలను నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి మల్లికార్జున, డి హీరేహళ్ మండల కార్యదర్శి ఎన్ లోకేష్, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు మల్లికార్జున, రాయదుర్గం ప్రాంతీయ కమిటీ సభ్యులు మధు తిమ్మరాజు మరియు నాయకులు రుద్రముని, డి అశోక్, రామలింగ, శ్రీరామ్ రెడ్డి వాటర్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రాము తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ టు శ్రీశైలం లాంచి విహారయాత్ర ప్రారంభం

**శ్రీశైలం నవంబర్ 02సూర్య న్యూస్** అంతర్జాతీయ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్ నుంచి శ్రీశైలం వరకు కృష్ణానదిలో లాంచి విహారయాత్రను శనివారం నాడు నందికొండ



మున్సిపాలిటీ చైర్ పర్సన్ తిరుమల కొండ అన్నపూర్ణ జండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఉదయం ప్రారంభమైన లాంచి సాయంత్రం 5:30 కల్లా శ్రీశైలం చేరుకోనున్నట్లు టూరిజం అధికారులు పేర్కొన్నారు. సాయంత్రం శ్రీశైలం చేరుకున్న లాంచి పర్యాటకులు రాత్రి శ్రీశైలంలోనే బస చేసి ఉదయం శ్రీశైలం దేవస్థానాన్ని సందర్శించి అనంతరం అల్పాహార కార్యక్రమం తర్వాత లాంచి తిరిగి నాగార్జునసాగర్ బయలుదేరుతుంది. మార్గమధ్యంలో మధ్యాహ్న భోజన కార్యక్రమం ఉంటుందని స్థానిక లాంచింగ్ స్టేషన్ మేనేజర్ హరి నాయక్ తెలిపారు. సుమారు 100 మంది టూరిస్టులు ఫాల్గుణ లాంచ్ లో సురక్షితంగా రాకపోకలు చేయవచ్చునని, టూరిజం అధికారులు తెలిపారు

## డిసెంబర్ 14 న జాతీయ లోక్ అదాలత్

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ శాశ్వత లోక్ అదాలత్ ప్రజా ప్రయోజనలు**

**రాజమహేంద్రవరం (సిటీ) నవంబర్ 02 సూర్య న్యూస్:** తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నందు "శాశ్వత లోక్ అదాలత్ ప్రజా ప్రయోజన సేవలు"పై ఉన్నత








స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు సంబంధించిన వివిధ ప్రభుత్వ మరియు ప్రైవేటు సంస్థల అధికారులు మరియు ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీమతి ఏ. గాయత్రి దేవి మాట్లాడుతూ విద్యుత్ సరఫరా, త్రాగు నీటి సరఫరా, పారిశుద్ధ్య, వైద్య, తపాలా, టెలీ ఫోన్, బ్యాంకింగ్ వంటి సేవలకు సంబంధించిన సమస్యలను తూర్పు గోదావరి జిల్లా న్యాయస్థాన ఆవరణలో ఉన్న పర్మనెంట్ లోక్ అదాలత్ ఫర్ పబ్లిక్ యుటిలిటీ సర్వీసెస్ నందు పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ తరహా వివాదాలలో కోర్టు ఫీజు లేకుండా రాజీ మార్గం ద్వారా సత్వర పరిష్కారం పొందవచ్చని అన్నారు. దాదాపు కోటి రూపాయల వరకు సమస్యలను, ఉమ్మడి జిల్లాకు సంబంధించిన వివాదాలన్ని రాజమహేంద్రవరం లోని తూర్పు గోదావరి జిల్లా ప్రధాన న్యాయస్థానంలో ఉన్న పర్మనెంట్ లోక్ అదాలత్ ఫర్ పబ్లిక్ యుటిలిటీ సర్వీసెస్ నందు పరిష్కరింప బడతాయని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ కె. ప్రకాష్ బాబు మాట్లాడుతూ అందుబాటులో ఉన్న ఉచిత న్యాయ సేవల గురించి వివరించారు, ఎలాంటి న్యాయ సహాయం కావాలన్నా జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు తెలియజేయాలన్నారు. డిసెంబర్ 14 న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడును. ఈ జాతీయ లోక్ అదాలత్ నందు, కోర్టులలో పెండింగ్ లో ఉన్న సివిల్ తగాదాలు, యాక్సిడెంట్ కేసులు, బ్యాంకు కేసులు రాజీపడ్డదగ్గ క్రిమినల్ కేసులు మరియు ప్రీ-లిటిగేషన్ కేసులు రాజీమార్గం ద్వారా పరిష్కరింప బడునని , కావున కక్షిదారులందరు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో విద్య శాఖ, వైద్య శాఖ, హౌసింగ్ శాఖ, మున్సిపల్ శాఖ, విద్యుత్ సరఫరా శాఖ, త్రాగు నీటి సరఫరా శాఖ, పారిశుద్ధ్య శాఖ, తపాలా శాఖ, ఏ.పి.ఎస్.ఆర్.టి.సి., ఎల్. ఐ.సి, టెలీ ఫోన్, బ్యాంకింగ్,పోస్ట్ ఆఫీసు, వివిధ ఇన్సూరెన్స్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### తొలి రోజు పాత శివాలయంలో ప్రారంభమైన

## కార్తీక మాస పూజలు

**విజయవాడ నవంబర్ 02 సూర్య న్యూస్** శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానము, పాత శివాలయం,ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ అర్బన్ మండలం, వన్ టౌన్





లో వేంచేసియున్న శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం" నందు ది.02-11-2024 శనివారం కార్తీక మాసం నక్త సందర్భంగా మొదటి రోజు సందర్భముగా దేవస్థానము నందు శ్రీ అమ్మవారి అలంకారము సందర్భముగా శ్రీ రజిత కవచాలంకృత శ్రీ భ్రమరాంబ దేవి అలంకారము అనంతరం శ్రీ భ్రమరాంబ అమ్మవారికి త్రిశతి ఖడ్గ మాల, సహస్రనామార్చన మరియు శ్రీ మల్లేశ్వర స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం,మహాలింగార్చన, ఆలయ ప్రదక్షిణలు, పంచహారతులు అనంతరం చతుర్వేద స్వస్తి, ఆశీర్వచనం తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమములు నిర్వహించారు.శ్రీ అయ్యప్ప స్వామి వారి సన్నిధిలో దీక్షపరులకు అన్నదానకార్యక్రమము నిర్వహించడం జరిగినది. ఆలయ కార్యనిర్వహణాధికారి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ బొమ్ము మధు ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు రాంపిళ్ళ వాసు, కామినేని కోమల, ముఖ్య అర్చకులు రాచకొండ సుమంత్ శర్మ అర్చకులు రాచకొండ నాగరాజు శర్మ, అభిషేక పండిత్ కొత్తపల్లి సాయి కృష్ణ శర్మ, సహాయ అర్చక శ్రీ నాదెళ్ళ లక్ష్మి రాఘవేంద్ర శర్మ అద్వర్యంలో జరిగినవి.

## పార్కింగ్ కాంట్రాక్టర్ నిర్లక్ష్యాన్ని కి ట్రాఫిక్ జామ్

**హిందూపురం నవంబర్ 02 సూర్య న్యూస్** హిందుపురం నియోజకవర్గం పరిధిలోని ప్రపంచ ప్రసిద్ధిగాంచిన లేపాక్షి శ్రీ దుర్గా పాపనానేశ్వర రఘునాథ ఆలయం తూర్పు



ద్వారం ముందు శనివారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో పార్కింగ్ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల ట్రాఫిక్ జామ్ అయిపోయింది.టూరిజం జటాయు తీన్ పార్క్ బినామీ కాంట్రాక్టర్ నిర్లక్ష్యానికి రామ్ పిక్ సమస్య ఏర్పడిందని పట్టణ ప్రజలు చర్చించుకోవడం జరిగింది. ఏదేమైనాప్పటికీ సంబంధిత అధికారులు ఈ కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని ట్రాఫిక్ సమస్యను అరికట్టాల్సిన అవసరమెంతైనా ఉంది.

# అనుమతులు లేని ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకుంటాం

**:డిఎంహెచ్ఓ వెంకటరమణ**

**ప్యాపిలి నవంబర్ 02 సూర్య న్యూస్ :** ప్యాపిలి పట్టణంలోని పలు ఆర్ఎంపి క్లినిక్ లను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి







వెంకటరమణ తో కలిసి డాక్టర్ వాణిశ్రీ, డాక్టర్ నితీష్ లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆర్ఎంపీ లపై పలు దినపత్రికలలో ప్రచురించడంతో అప్రమత్తమైన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు శనివారం పట్టణంలోని పలు క్లినిక్ లలో జరుగుతున్న కార్యకలాపాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా వైద్యం ఎలా అందిస్తారంటూ సంబంధిత నిర్వాహకులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ కేవలం ప్రథమ చికిత్స కేంద్రాలు ప్రథమ చికిత్సను మాత్రమే అందించాలని, నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎలాంటి పరిస్థితులలోనూ తమ ఇష్టము ఉన్న వైద్య సేవలను పేద ప్రజలపై రుద్దేందుకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వారిని ఆదేశించారు. తనిఖీ నిర్వహించిన సెంటర్లకు నోటీసులు జారీ చేస్తామని అన్నారు. మరికొందరు అధికారులు వస్తున్నారని ముందుగానే షట్టర్ తాళం వేసి వెళ్లిపోయారని వీరిపై నిఘా ఉంచి మళ్ళీ తనిఖీ చేస్తామని అన్నారు. వీరు వెంట ఆరోగ్య విద్య బోధకుడు రాఘవేంద్ర గౌడ్, సిబ్బంది వున్నారు.

## మానవసేవే- మాధవసేవ

**యాచకులకు ఆహార ప్యాకెట్లు పంపిణీ చేసిన మెకానిక్ సాదిక్**

**తనకు ఉన్నతలో ఇతరలుకు సేవచేయాలన్నదే అయన ధ్యేయం**



**ఎమ్మిగనూరు నవంబర్ 02 సూర్య న్యూస్** పట్టణంలో యాచకులకు ఆహార ప్యాకెట్లు శనివారం మెకానిక్ సాదిక్ పంపిణీ చేశారు. నిత్యం సమాజ సేవలు ముందుంటూ అన్నదాతగా తన వంతు సేవ చేసుకుంటున్నారని తెలిపారు.ప్రతి సంవత్సరం తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ గుర్తింపు తెచ్చుకున్నారని స్థానికులు అన్నారు. అతని వృత్తి పరంగా బైక్ మెకానిక్ గా సొంతంగా పనిచేసుకుంటున్నారు.తనకు వచ్చిన ఆదాయంలోనే ప్రతి సంవత్సరం ఏదో ఒక సామాజిక సేవ చేస్తూ సేవకుడిగా ఈయన చేసిన సేవలు పట్టణంలో పలువురు మెకానిక్ సాధిక్ ను అభినందించారు.

### అమెరికాలో మంత్రి నారా లోకేష్ కి వీడ్కోలు పలికిన

## ఎమ్మెల్యే కాకర్ల సురేష్



**ఉదయగిరి నవంబర్ 02 సూర్య న్యూస్** అమెరికాలోని న్యూయార్క్ విమానాశ్రయంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేష్ గారికి ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ వీడ్కోలు పలికారు.గత 25 న అమెరికా పర్యటనకు వెళ్లిన మంత్రి నారా లోకేష్ వారం రోజుల పర్యటన విజయవంత మైంది.వివిధ కార్యక్రమాల తో పాటు మన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో విదేశీ సంస్థలను పెట్టుబడులు పెట్టేందుకు పరిశ్రమలను ఆహ్వానించారు. తెలుగుదేశం వ్యవస్థాపకులు దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు గారి విగ్రహ ఆవిష్కరణ తదితర ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ని నారా లోకేష్ ప్రత్యేకంగా అభినందించారు.

### తూర్పుగోదావరి జిల్లాలోని పంచాయతీల్లో

## టిబి టెస్టులు తప్పనిసరిగ్గా చేయాలి

**జనాభా ప్రాతిపదికన ప్రతి లక్షకు మూడు వేల టిబి టెస్టులు చేయించాలి**

**2022 లో టీబీ ముక్త్ పం చాయతీలకు బ్రాన్జ్ మెడల్ కు ఎన్నికైన 109 పంచాయతీలు ఎంపిక**

**జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి**

**రాజమహేంద్రవరం (సిటీ) నవంబర్ 02 సూర్య న్యూస్:** స్థానిక ఆనం కళా కేంద్రం లో టిబి ఫోరం/సొసైటీ, టీబి ముక్త్ గ్రామ పంచాయతీ అవార్డు ప్రధాన సమావేశంలో ముఖ్య అతిథిగా కలెక్టరు ప్రశాంతి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ పి . ప్రశాంతి మాట్లాడుతూ






జిల్లా కు చెందిన 109 పంచాయతీలకు టిబి ముఖ్త్ కింద గాంధీ బ్రాన్జ్ మెడల్ మరియు సర్టిఫికెట్లు అందించడం ద్వారా వారిపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. టిబి లక్షణాలు ఉన్నవారినీ ముందుగా గుర్తించి సరైన చికిత్సలు అందించాలని తెలిపారు. పంచాయతీలలో టిబి ప్రిసమ్పటివ్ టెస్టులను జనాభా ప్రాతిపదికన చేపట్టాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొనడం జరిగిందనీ, అందులో భాగంగా ప్రతి లక్షకు మూడు వేల టెస్టులు తప్పక చేయించాలని తెలిపారు.టిబి విముక్త్ కార్యక్రమాన్ని సమగ్రమైన విధానంలో చేపట్టాలన్నారు. ఏదైనా ఒక పని చెయ్యడం లో నిబద్ధత కలిగిన ఉండాలనీ పిలుపు ఇచ్చారు. గ్రామ పంచాయతీల పరిపాలన పరమైన విధుల నిర్వహణలో సమాజ ఆరోగ్య సంరక్షణ అత్యంత ప్రాధాన్యత కూడుకున్నదని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు. అందులో భాగంగానే నేడు పంచాయతి కార్యదర్శుల బాధ్యత, విధి నిర్వహణలో వారీ పాత్ర పై ఇటువంటి వేదిక ద్వారా అవగాహన కల్పించడం జరుగుతున్నట్లు తెలిపారు.రానున్న రోజుల్లో గోల్డెన్ గాంధి అవార్డు కోసం తమ వంతుగా కార్యదర్శులు ప్రజల్లోకి తీసుకుని వెళ్ళాలి అని పేర్కొన్నారు. స్క్రీనింగ్, పరీక్షలు, నిర్ధారణ, చికిత్స ద్వారా 2025 నాటికి టిబి విముక్తి భారత్ దిశలో ప్రజల్లోకి సమర్ధవంతంగా తీసుకుని వెళ్లాలని సూచించారు. టిబి వలన మన దేశంలో ప్రతి మూడు నిమిషాలకి ఇద్దరు మరణిస్తున్నారని తెలిపారు. టిబి లక్షణాలు ఉన్న వారికి మెరుగైన పోషక విలువలు తో కూడిన ఆహారం అందించడం ద్వారా మాత్రమే సాధ్యం అన్నారు. అందుకోసం మరింత మంది నక్ష మిత్రాలని గుర్తించి వారీ పేర్లు నమోదు చెయ్యాల్సి ఉందన్నారు.వారీ ద్వారా అందచేసే ఆర్థిక సహాయంతో సంపూర్ణ పోషక విలువలు కలిగిన కిట్స్ అందచేసి సంపూర్ణ ఆరోగ్య వంతులుగా తీర్చి దిద్దేందుకు ముందుకు రావాలని కలెక్టరు కోరారు.టిబి వ్యాధి ఒకరి నుంచి మరొకరికి సోకే అవకాశం ఉందని, అయితే సరైన విధానంలో చికిత్సా పొందడం ద్వారా సమూలంగా తొలగించే అవకాశం ఉందనీ జిల్లా లెప్రసీ అధికారి డాక్టర్ ఎన్ వసుంధర పేర్కొన్నారు.చికిత్సా విధానం, సక్రమంగా మందులు వాడడం ద్వారా మాత్రమే సాధ్యం అవుతుందని తెలిపారు.

### ప్రతి శుక్రవారం "ఫ్రైడే డ్రై డే" పై వీడియో ద్వారా

# ప్రజలకు అవగాహన కల్పించండి

**రోగాలు ప్రబలకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలి...రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహారశుద్ధి శాఖ మంత్రి టి.జి. భరత్**

**కర్నూలు నవంబరు 02 సూర్య న్యూస్** ప్రతి శుక్రవారం "ఫ్రైడే డ్రై డే" కార్యక్రమం పై ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహారశుద్ధి శాఖ మంత్రి టి.జి.భరత్ వైద్య సిబ్బందిని అదేశించారు. శనివారం స్థానిక రాష్ట్ర ప్రభుత్వ అతిథి గృహంలో వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారులతో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహారశుద్ధి శాఖ మంత్రి వర్యులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ముందుగా దోమల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగ్యూ వెక్టార్ బార్న్ డిసీజెస్, నేషనల్ హెల్త్ ప్రోగ్రామ్స్ (టిబి, లెప్రసీ) ఇమ్యునైజేషన్, అనీమియా, తల్లి బిడ్డ మరణాల రేటు, బిల్డింగ్ స్టేటస్, సిబ్బంది శాతం, ఎన్సిడి ప్రోగ్రామ్స్ పై పూర్తి స్థాయిలో సమీక్ష నిర్వహించారు. అదే విధంగా కార్డియాలజీ, నెఫ్రాలజీ, న్యూరోసర్జరీ, డయాగ్నోస్టిక్ బ్లాక్స్, ఎం.ఆర్.ఐ, సిటీ స్కాన్, అల్ట్రాసౌండ్ మిషన్లపై మంత్రి ఆరా తీశారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ వంద శాతం ఆసుపత్రి డెలివరీస్ జరిగేలా చర్యలు తప్పనిసరి చర్యలు తీసుకోవాలని మంత్రి వైద్య సిబ్బంది ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు వారి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల చాలా వరకు రోగాల బారిన పడకుండా ఉండే అవకాశం ఉంటుందన్నారు. దీనికి సంబంధించి ప్రతి శుక్రవారం "ఫ్రైడే డ్రైడే" అనే





కార్యక్రమం నిర్వహిస్తున్నామని డిఎంహెచ్ఓ మంత్రి దృష్టికి తీసుకొని రాగా ఇంకా పెద్ద ఎత్తున ప్రజల ఈ కార్యక్రమం పట్ల అవగాహన కలిగేలా డిఎంహెచ్ఓ కర్నూలు అనే సోషల్ మీడియాను ఏర్పాటు చేసుకొని ఫ్రైడే డ్రైడే కార్యక్రమంపై 30 సెకన్లు/1 నిమిషం నిడివి ఉన్న వీడియో తయారు చేసి వాటి ద్వారా పరిసరాల పరిశుభ్రతపై ప్రజల్లో చైతన్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఓ ను మంత్రి అదేశించారు. అదే విధంగా గర్భిణీ స్త్రీలు బిడ్డకు జన్మనిచ్చిన వెంటనే వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పిఎంవివైపై అందజేసే ఆర్థిక చేయూత లాంటి కార్యక్రమాలను కూడా ఎఎన్ఎం, ఆశ వర్కర్ల ద్వారా అందరికీ తెలిసేలా చర్యలు మంత్రి పేర్కొన్నారు. నగరంలో దోమల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు.ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వివిధ రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో చికిత్స కోసం ప్రజలు వస్తుంటారని వారికి మెరుగైన వైద్య సేవలు అందజేయాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ మంత్రి ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే వాహనాల ఎక్కడపడితే అక్కడ ఆపకుండా ఒక క్రమ పద్ధతిలో వాటిని ఉంచుకునేలా చూడాలన్నారు. అత్యవసర వైద్యసేవలు అందించడంలో అలసత్వం వహించకూడదన్నారు. గర్భిణీలతో పాటు హెచ్.ఐ.వి, టి.బి రోగులకు అందుతున్న వైద్యసేవలపై ఆరా తీశారు.డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యాపై అప్రమత్తంగా ఉండాలని మలేరియా అధికారిని మంత్రి ఆదేశించారు. అనంతరం ఆసుపత్రిలో ప్రజలకు అందిస్తున్న సేవలపై ఆసుపత్రి సూపరింటెండెంట్ మంత్రికి వివరించారు.సమావేశంలో డిఎంహెచ్ఓ భాస్కర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు, డిసిహెచ్ఎస్ మాధవి, మలేరియా అధికారి నూకరాజు, ఆరోగ్య శ్రీ కోఆర్డినేట్ భాస్కర్ రెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## పేట వరలక్ష్మి హాస్పిటల్ వద్ద
# బంధువుల ఆందోళన

**చిలకలూరిపేట నవంబర్ 02సూర్య న్యూస్ :** పట్టణంలోని స్థానిక ఎన్ ఆర్ టి సెంటర్ రైతు బజార్ ఎదురుగా వరలక్ష్మి హాస్పిటల్ నందు రెండు రోజుల క్రితం ఒక పాపను



ఆరోగ్యం బాగాలేదని హాస్పటల్లో చేర్చగా ఆ పాపను వరలక్ష్మి హాస్పిటల్ లో అస్వస్థత చేరిందని,సీరియస్ గా ఉంది గుంటూరు తీసుకెళ్లాలని డాక్టర్ చెప్పారని బంధువులు తెలిపారు. అనంతరం గుంటూరు వేదాంత హాస్పిటల్ తీసుకొని వెళ్లి డాక్టర్ పరిక్ష చేసి పాప మృతి చెందిందని తెలిపారు.వరలక్ష్మి హాస్పిటల్ డాక్టర్ నిర్లక్ష్యం వల్లే తమ పాప మృతి చెందిందని హాస్పిటల్ వద్ద బంధువుల ఆందోళన తల్లిపేరు ఆల్లిమా, తండ్రి మస్తాన్ వలి, మృతురాలు అక్ష పాప 11 నెలల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మానవత్వానికి సరికొత్త నిర్వచనం రక్తదానం

### రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

**కాకినాడ బ్యూరో నవంబర్ 02 సూర్య న్యూస్** మానవత్వానికి సరికొత్త నిర్వచనం రక్తదానం అని, ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిన ప్రాణాలు



కాపాడేందుకు ముందుకు రావాలని రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు శనివారం కాకినాడ లోని న్యూరోస్టార్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నాలుగవ వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం, ఉచిత వైద్య శిబిరాలకు మంత్రి సుభాష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన పలువురు యువకులను మంత్రి అభినందించారు యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందు ఉండాలని కోరారు ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రక్తదానం పట్ల ప్రజల్లో ఉన్న అపోహలు తొలగించి ప్రతి ఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చేలా వైద్యులు, విద్యావంతులు కృషి చేయాలని కోరారు విలువైన రక్తాన్ని మనం సృష్టించలేమని కేవలం దానం చేయడం ద్వారా మాత్రమే రక్త నిధి ఏర్పడుతుందన్నారు. 18 నుంచి సంవత్సరాల నుంచి 60 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి ఒక్కరూ ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తం దానం చేయవచ్చు అన్నారు ప్రమాదాలకు గురైన ఎంతోమంది సమయానికి రక్తం దొరకక మృతి చెందుతున్న సంఘటనలు అనేకం ఉన్నాయన్నారు. అన్నదానం ఆకలి తీరిస్తే, రక్తదానం ప్రాణాలు నిలబెట్టి ఒక ఒక జీవితాన్ని నిలబెట్టమనే ఆత్మ స్వంతృప్తి కలుగుతుందన్నారు రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన క్షతగాత్రులకు, తల సేమియా రోగులు, డెంగ్యూతో ప్లేట్ లెట్స్ కౌంట్ తగ్గిన జ్వరం బాధితులకు రక్తం చాలా అవసరమన్నారు రక్తం యొక్క ఆవశ్యకతను గుర్తించి రక్తదాన శిబిరం , ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన న్యూరో స్టార్ మల్టీ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ అశోక్ కుమార్, మేనేజింగ్ డైరెక్టర్ సతీష్ జ్యోతుల, ఆసుపత్రి సిబ్బందిని మంత్రి సుభాష్ ప్రత్యేకంగా అభినందించారు.కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ కూడా రక్తదాన శిబిరాన్ని, సందర్శించి రక్తదాతలను అభినందించారు. మంత్రి సుభాష్ ఎమ్మెల్యేలు కొండబాబు నానాజీ చేతుల మీదుగా రక్త దానం చేసిన దాతలను ప్రోత్సహించేందుకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు అనంతరం మంత్రి వాసంశెట్టి సుభాష్ న్యూ న్యూరో స్టార్ హాస్పిటల్ చైర్మన్ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ జి వి ఎన్ బి ఆర్ శాస్త్రులు, హాస్పిటల్ వైద్యులు సూర్యకాంత్ అరవింద్,హారిక, నవ్య, సుమంతి,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిరునవ్వుతో సభ్యత్వ నమోదు చేయించుకుంటున్న కార్యకర్తలు

**పామిడి నవంబర్ 02 సూర్య న్యూస్ :** గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యుడు గుమ్మనూరు జయరాం పామిడి మండల ఇన్చార్జ్ ఈశ్వర్ ఆదేశాల మేరకు పామిడి



పట్టణంలో వేగం నాయుడు కాలనీ నందు తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో శనివారం సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు ఆ కాలనీలో ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు చిరునవ్వుతో పోటీపడుతూ మాకు సభ్యత్వ నమోదు చేయండి అని సాధారణంగా ఆహ్వానించడం ఎందుకంటే నందమూరి తారక రామారావు స్థాపించినప్పటి నుంచి ఇప్పటివరకు కార్యకర్తలకు కాపాడే పార్టీ ఏదైనా ఉందంటే తెలుగుదేశం పార్టీ మాత్రమే అన్నారు ఏది ఏమైనా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు చేయించుకుంటే ప్రతి ఒక్క కార్యకర్త తెలుగుదేశం పార్టీ సభ్యుడే కనుక ఆ కుటుంబానికి ఏదైనా జరిగితే అండగా ఉండి సహాయం చేయడం కన్నా మనమందరం ఒకటే అని సిద్ధాంతంతో ముందుకెళ్తున్న పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ కన్వీనర్ బి మోహన్, కృష్ణ, ఓబుల, కృష్ణయ్య, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### అంబిక శిశు కేంద్రం నందు మానసిక వికలాంగులకు
# ఉచిత వైద్య శిబారం

**కర్నూలు నవంబర్ 02సూర్య న్యూస్** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అమరావతి వారి ఉత్తరువుల మేరకు కర్నూలు న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన





న్యాయమూర్తి జి.కబర్ధి వ ూ ర్గ ద ర్శ న ం లో కర్నూలు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి, కర్నూల్ ప్రకాష్ నగర్ నందు గల అంబిక శిశు కేంద్రంనందు మానసిక వికలాంగులకు మూగ, చెవిటి మరియు కంటి పరీక్షలు మొదలగు పరీక్షలు సంబంధిత డాక్టర్లచే ఉచిత వైద్య సేవలు అందించారు.ఈ కార్యక్రమం లో అంబిక శిశు కేంద్రం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మహాలక్ష్మి, ఇ.ఎన్.టి డాక్టర్స్ జి. శివప్రసాద్, సింధురి, ఆర్థోపెడిక్ డాక్టర్ దీప్తి, కంటి వైద్య నిపుణులు డాక్టర్ లతా, డాక్టర్ ఆమూల్య, డాక్టర్ విజయ్ మొదలగు వైద్య బృందం పాల్గొన్నారు.

# ఊహించని సంఖ్యలో వాడపల్లి వెంకన్న భక్తులు

### వృద్ధులకు వికలాంగులకు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు డిప్యూటీ కమిషనర్ చక్రధరావు

**ఆత్రేయపురం నవంబర్02 సూర్య న్యూస్:** ఊహించని సంఖ్యలో వాడపల్లి ఏడు వారాల వెంకన్న ఆలయానికి భక్తులు తాకిడి పెరిగింది. శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. తెల్లవారి మూడు గంటల నుండి వేకువజామునే గోదావరి జలాలతో స్వామి వారికి అభిషేకం నిర్వహించి తిరుప్పావై పాశురాలు నిర్వహిం చారు. స్వర్ణశోభితుడైన శ్రీవారిని వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చిన వేలాది మంది భక్తులు స్వామివారి తిరు వీధుల్లో ఏడు ప్రదక్షిణలు నిర్వహించుకుని తల నీలాలు, తులాభారాలు, కానుకలు సమర్పించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ప్రాకార మండ పం నుంచి భారీ క్యూలైన్ల ద్వారా గోవింద నామస్మరణతో స్వామి వారిని





దర్శించారు. సుమారు 65వేల నుంచి 80వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా 30 వేల నుంచి 45 వేల మంది భక్తులు స్వామివారి అన్నప్రసాదం స్వీకరిం చారు. వివిధ సేవల ద్వారా స్వామివారి ఒక్కరోజు ఆదాయం రూ.38,76,446 రూపాయలు లభించినట్టు ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్ల సూర్య చక్రధరావు, తెలిపారు. అలాగే వృద్ధులకు వికలాంగులకు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేసి స్వామివారి దర్శనం కల్పిస్తున్నట్లు ఆయన వివరించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాడపల్లికి చేరుకోవచ్చు అన్నారు.అనంతరం సాయంత్రం పల్లకి సేవ నిర్వహించారు.


### ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక
## (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం



**కర్నూలు నవంబర్ 02 సూర్య న్యూస్ :** ఈనెల 04 వ తేదీ సోమవారం కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## బాల యేసు డిగ్రీ కళాశాలలో ఘనంగా ప్రేషర్స్ డే

**హిందూపురం నవంబర్ 02 సూర్య న్యూస్** స్థానిక బాల యేసు డిగ్రీ కళాశాలలోశనివారం ఫ్రెషర్స్ డే కార్యక్రమం ప్రిన్సిపల్ డాక్టర్ జియావుల్లా ఖాన్ ఆధ్వర్యంలో ఘనంగా



జరుపుకోవడం జరిగినది. ఈ కార్యక్ర మానికి హిందూపురం మున్సిపల్ వైస్ చైర్మన్ బలరామిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వైస్ చైర్మన్ విద్యార్థులందరూ కూడా బాధ్యతతో మెలిగి సమాజానికి తల్లిదండ్రులకి అధ్యాపకులకి విద్యాసంస్థకి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అంతేకాకుండా ప్రస్తుత సమాజంలో జరుగుతున్నటువంటి సంఘటనలను దృష్టిలో పెట్టుకొని మీరు ఎలాంటి చెడు వ్యసనాలకు బానిస కాకుండా సమాజం కోసం మీ ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అందరికీ ఆదర్శంగా మెలగాలని కోరారు.ఈ కార్యక్రమానికి బాల యేసు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శౌరి రెడ్డి , సీనియర్ అధ్యాపకులు సుందరేష్ ,తన్వీర్ అహ్మద్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించడం జరిగినది.ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ అలరింప చేశారు.

### కార్తీకమాసోత్సవాల సందర్భంగా
## వివిధ విస్తృత ఏర్పాట్ల పరిశీలన

**శ్రీశైలం (దేవస్థానం), నవంబర్ 02సూర్య న్యూస్** కార్తీకమాసోత్సవాల సందర్భంగా వివిధ విస్తృత ఏర్పాట్లు చేయబడ్డాయి. ఇంచార్జి కార్యనిర్వహణాధికారి ఈ. చంద్రశేఖరరెడ్డి క్షేత్రపరిధిలోని ఆలయ మాడవీధులు, ఆలయపుష్కరిణి, అన్నప్రసాద వితరణ, పాతాళగంగ, పార్కింగు ప్రదేశాలను పరిశీలించి ఆయా ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఇంఛార్జి కార్య నిర్వహణాధికారి వారు మాట్లాడుతూ ఆలయ ఉత్తరమాడవీధి మరియు గంగాధర మండపం ఎదురుగా భక్తులు కార్తీకదీపాలను వెలిగించుకునేందుకు ఆయా ఏర్పాట్లన్నీ పకడ్బందీగా ఉండాలన్నారు. దీపారాధన ఏర్పాట్లను సంబంధిత విభాగాధిపతులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని సూచించారు.తరువాత పుష్కరిణి వద్ద






లక్షదీపోత్సవం- పుష్కరిణి హారతి కార్యక్రమాలకు చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఎలాంటి లోపాలు లేకుండా పూర్తి శాస్త్రోక్తంగా ఈ కార్యక్రమాలను నిర్వహింపజేయాలని అధికారులకు సూచించారు. లక్షదీపోత్సవానికి వీలుగా పుష్కరిణి పరిసరాలలో ప్రమిదలను క్రమపద్ధతిలో ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా తగినంత మేరకు లైటింగ్ ఏర్పాట్లు ఉండాలన్నారు. విద్యుద్దీపాలంకరణ కూడా ఆకర్షణీయంగా ఉండాలన్నారు.లక్షదీపోత్సవం నిర్వహించే రోజులలో పుష్కరిణి వద్ద సంప్రదాయబద్ధంగా పుష్పాలంకరణ చేయాలని ఉద్యానవన విభాగాన్ని ఆదేశించారు.అనంతరం పాతాళగంగ వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. పాతాళగంగ పరిసరాలను, పాతాళగంగ మెట్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయిస్తుండాలని పారిశుద్ధ్యవిభాగాన్ని ఆదేశించారు. అదేవిధంగా ప్రమాదాలను నిరోధించేందుకు పాతాళగంగ నీటిమట్టం వద్ద ఏర్పాటు చేసిన బ్యారికేడింగులు దృఢంగా ఉండేటట్లుగా ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరును ఆదేశించారు.ఆ తరువాత పార్కింగ్ ఏర్పాట్ల పరిశీలన సందర్భంగా మాట్లాడుతూ అన్ని పార్కింగు ప్రదేశాలలో కూడా తగినంత స్థాయిలో విద్యుద్దీపాలు ఉండాలన్నారు. పార్కింగు ప్రదేశాలు, వాటి పరసరాలన్ని కూడా శుభ్రంగా ఉండేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టుతుండాలని పారిశుద్ధ్య విభాగాన్ని సూచించారు.ఈ పరిశీలనలో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు ఎం. నరసింహారెడ్డి సంబంధిత విభాగపు పర్యవేక్షకులు, అసిస్టెంట్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

### మంగళవారం నాటికి అనుమతి ఇచ్చిన...
# బోట్స్ మాన్ సొసైటీలు పనులు ప్రారంభించాలి

### లేదంటే అనుమతులు రద్దు :జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి

**రాజమహేంద్రవరం (సిటీ) నవంబర్ 02 సూర్య న్యూస్:** మంగళవారం నాటికి బోట్స్ మ్యాన్ సొసైటి లకి అనుమతి ఇచ్చిన రీచేస్ లో త్రవ్వకాలు ప్రారంభించాల్సి ఉంటుందనీ, ఆమేరకు త్రవ్వకాలు ప్రారంభించని వాటికీ సంబంధించి అనుమతులు రద్దు చేయాల్సి ఉంటుందనీ జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు. శనివారం డి ఎల్ ఎస్ కమిటి సమావేశానికి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, గతంలో



ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీ విధానం అమలులో మరిన్ని సంస్కరణలను తీసుకుని రావడం జరిగిందన్నారు. వినియోగదారులకి, ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాలు , ఇతర నిర్మాణ, అభివృద్ధి పనులను చెపట్టేందుకు అవసరమైన ఇసుక అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. డి సిల్టేషన్, ఓపెన్ రీచేస్ వద్ద సంబంధిత ఏజెన్సీస్ నిర్వహణలో రీచ్ ల నిర్వహణా ఉండాలన్నారు. వోల్టా చట్ట పరిధిలో ఇసుక త్రవ్వకాలు జరపాల్సి ఉంటుందని , ఇసుక రవాణా, ఇతర ఆర్థిక లావాదేవీలు పూర్తి స్థాయి లో సంబంధిత ఏజెన్సీస్ నిర్వహణలో చేపట్టవలసి ఉంటుందని పేర్కొన్నారు. రీచ్ ల నిర్వహణ కోసం రాజమహేంద్రవరం, కొవ్వూరు డివిజన్ పరిధిలో రేపు ఉదయం ఒక డివిజన్ లో మధ్యాహ్నం మరో డివిజన్ లో శిక్షణ కార్యక్రమం చేపట్టాలని ఆదేశించారు. జీవో నెంబర్ 66 , తేది.25.10.24 ఇసుక లభ్యతను పెంపొందించడానికి మరియు ఇతర నిర్మాణ రంగాన్ని పెంచడానికి మరియు ఉచిత ఇసుకను ఇబ్బంది లేని సరఫరా కోసం ప్రక్రియలను మెరుగుపరచడానికి సవరించిన ఉచిత ఇసుక విధానం 2024 మార్గదర్శకాలను జారీ చేసిందన్నారు. దీనికి సంబంధించి, జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగింది తెలిపారు. చట్టబద్ధమైన విధుల మినహాయింపులో భాగంగా ఇసుకపై సీనరేజ్ ఫీజు, త్రవ్వకాలు, రవాణా, లోడింగ్, పరిపాలన వ్యయం పై జి ఎస్ టి పూర్తిగా మినహాయించినట్లు తెలిపారు. తద్వారా రాష్ట్ర నిర్మాణ రంగాన్ని ఉత్తేజపరిచేందుకు, ఇన్‌పుట్ వ్యయాన్ని తగ్గించడానికి మరియు తద్వారా రాష్ట్ర %+ాణ్రూ% మరియు ఉపాధిపై సానుకూల గుణకార ప్రభావానికి దారితీసేందుకు మినహాయించినట్లు తెలియ చేశారు. దీనికి సంబంధించి తూర్పుగోదావరి జిల్లా స్థాయి ఇసుక కమిటీ చేసిన తీర్మానాల ప్రకారం రీచ్ ల వద్ద నిర్ణయించిన ఇసుకకు ఈ క్రింది విధంగా ధరలు వర్తించనున్నట్లు సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. చట్టబద్ధమైన విధుల మినహాయింపు నేపథ్యంలో ప్రస్తుతం ఒక మెట్రిక్ టన్ను స్టాక్‌యార్డ్ వద్ద - రూ.270/- లను రూ.150/-గా తగ్గించడం జరిగింది. డి-సిల్టేషన్ ర్యాంపుల వద్ద రూ.345 నుంచి రూ.229కి తగ్గించబడింది..ఒపెన్ రీచేస్ (బహిరంగ ) ఇసుక రూ.220 నుంచి రూ.118కి తగ్గించినట్లు తెలిపారు. ఇందుకు సమాంతరంగా జిల్లాలోని 16 ఒపెన్ రిచ్ లలో సవరించిన రేట్ల ప్రకారం ధరలను నిర్ధారించినట్లు, వాటిని ఆయా ఓపెన్ రిచ్ లలో ప్రముఖంగా ప్రదర్శించాలని తెలియ చేశారు. స్థానిక సంస్థల ప్రాంతాలలో ప్రవాహాలకు ఆనుకుని ఉన్న స్థానికుల కోసం ఇసుక వెలికితీత వివరాలు గ్రామ వార్డు సచివాలయంలో ప్రదర్శించాలన్నారు. వినియోగదారుల కోసం ఇసుక వెలికితీత సాధారణ, బల్క్ అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. %ణూాజ% ద్వారా అవసరమైన అన్ని అనుమతులు కలిగి ఉన్న అధీకృత సరఫరా పాయింట్ల (రీచ్‌లు/డి-సిల్టేషన్ పాయింట్లు మొదలైనవి) నుండి ఇసుకను యాక్సెస్ చేయాల్సి ఉంటుందన్నారు. మైన్స్ విభాగం అభివృద్ధి చేసిన అప్లికేషన్ / పోర్టల్‌లో అధీకృత సరఫరా పాయింట్ల వద్ద నమోదు చేసుకోవాలి మరియు ఉచిత ట్రాన్సిట్ ఫారమ్‌ను పొందాల్సి ఉంటుందన్నారు. ఆఫ్ లైన్, ఆన్‌లైన్ అప్లికేషన్ ద్వారా నమోదు చేసుకున్న తర్వాత, ఇన్‌ఛార్జ్ నుండి డెలివరీ తేదీ మరియు సమయ స్లాట్ తీసుకోవచ్చు. ట్రాన్స్‌పోర్టర్ నిర్ణీత స్లాట్‌లోని రీచ్‌ను చేరుకోవాలి మరియు ఇసుకను తన స్వంత మాన్యువల్ కార్మికులను ఉపయోగించి నేరుగా రీచ్ నుండి లోడ్ చేయవచ్చు లేదా నిర్దిష్ట సరఫరా పాయింట్ కోసం %ణూాజ% ఎంపిక చేసిన ఏజెన్సీ నుండి సహాయం తీసుకోవచ్చు, దీని కోసం నిర్దేశించిన ప్రకారం సొమ్ము నేరుగా ఏజెన్సీస్ కే చెల్లించాలి. ఆమేరకు %ణూాజ% నిర్ణయించిన ధరల ప్రకారం వినియోగదారు/ రవాణాదారు నేరుగా ఎంచుకున్న ఏజెన్సీకి రసీదు/ఇన్‌వాయిస్‌ని పొందాల్సి ఉంటుందన్నారు. రీచ్ మేనేజ్‌మెంట్ ద్వారా అనుమతించబడిన అన్ని ఇసుక సరఫరా పాయింట్లు సంభందిత ఏజెన్సీ ల ద్వారా నిర్వహించాల్సి ఉంటుందన్నారు. వాటి నిర్వహణా వ్యవస్థ, మానవ వనరులను ఆయా ఏజెన్సీల ద్వారా మాత్రమే చేపట్టాల్సి ఉంటుందన్నారు. ట్రాక్టర్లు ద్వారా నేరుగా ఓపెన్ రిచ్ ల నుంచి ఇసుక తీసుకుని వెళ్ళల్సి ఉంటుందనీ, జిల్లా యంత్రాంగం పర్యవేక్షణలో న్యాయమైన మరియు పారదర్శక ప్రక్రియ పై విజిలెన్స్ చేపట్టాల్సి ఉంటుందన్నారు. అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని, ఈమేరకు నిర్లిప్తత విడనాడి నిబద్ధత కలిగి విధి నిర్వహణలో బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ట్రాక్టర్లు ద్వారా నేరుగా ఓపెన్ రిచ్ లనుంచి తీసుకొని వెళ్ళవచ్చు అని స్పష్టం చేశారు. మల్లెశ్వరం ఒపెన్ రిచ్ సంబందించి కోనసీమ జిల్లా పరిధిలో ఉన్న దృష్ట్యా ఉత్తర ప్రత్యుత్తరాలు ఆమేరకు జరపాలని నిర్ణయించారు. ఇతర జిల్లాలకు సరఫరా చేసేందుకు మైన్స్ ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చెయ్యడం పై నిర్ణయం తీసుకున్నారు. రీచేస్ నిర్వహణా కోసం 9 డి సీల్టేషన్, 16 ఒపెన్ రిచ్ లకు ఏజెన్సీస్ ఎంపిక పై చర్యలు పై మైన్స్ అధికారి కి ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

సూర్య
ఆదివారం 03 నవంబర్, 2024

# అన్న ప్రసాద వితరణకు పచ్చళ్ళ విరాళం



**శ్రీశైలం (దేవస్థానం), నవంబర్ 02 సూర్య న్యూస్** దేవస్థానం నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణకు శుక్రవారం రోజు ఇబ్రహీం పట్నం వాస్తవ్యులు శ్రీ ఎన్. సత్యనారాయణ, బెంగుళూరు వాస్తవ్యులు సుదర్శన్, పి. చైతన్యలు పచ్చళ్ళను విరాళంగా అందజేశారు.కాగా 2 వేల కేజీల ఈ పచ్చళ్ళను అన్నప్రసాద వితరణలో భక్తులకు వడ్డించేందుకు దాతలు అందజేయడం జరిగింది. వీటిలో మామిడికాయ, నిమ్మకాయ పచ్చళ్ళు ఉన్నాయి. వీటి విలువ సుమారు రూ.3 లక్షలదాకా ఉంటుందని దాతలు తెలియజేశారు.

### ఉచిత అన్నదాన సత్రానికి వంట సామాగ్రి అంద చేసిన

# వైష్ణవి, ఈ ఎన్ టి డాక్టర్ అనిల్

**హిందూపురం నవంబర్0 2సూర్య న్యూస్** హిందూపురం పట్టణంలోని సద్గురు శ్రీ యోగి నారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం నాటికి పేదల కు ఉచిత అన్న దానం



చేయు కార్యక్రమంనకు 107 వ రోజుకి చేరుకుంది. సుమారు 35 వేల మందికి ఇప్పటిదాకా ఆ సంస్థ ఆద్వర్యంలో అన్నసంతర్పణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమమునకు స్పందించి సేవా కర్తలు ఈ ఎన్ టి వైష్ణవి హాస్పిటల్ హిందూపురం వాస్తవ్యులు డాక్టర్ అనిల్ కుమార్ వంట వండడానికి కావలసిన రెండు కుక్కర్లను, ఒక స్టవ్వును సుమారు రూ .25 వేల వంట వస్తువులను ఇవ్వడం జరిగిందని సద్గురు శ్రీ యోగి నారాయణ సేవా సమితి ప్రెసిడెంట్ రవిశంకర్ పేర్కొన్నారు.అలాగే కోలార్ పూలు మార్కెట్ సుగుటూరు వరదప్ప నాలుగు బియ్యం ప్యాకెట్ల ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సద్గురు శ్రీ యోగి నారాయణ సేవాసమితి ప్రెసిడెంట్ రవిశంకర్,డాక్టర్ లిఖితఅనిల్ కుమార్ ,ఎస్ఆర్ మహేష్ కుమార్, నాగరాజు, గొల్లన్న, సూర్యనారాయణ రెడ్డి,తదితరులు పాల్గోన్నారు.

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఆసుపత్రి అభివృద్ధి సమావేశ కార్యక్రమంలో

# ఎంపీపీ దాసరి సునీత

**బుక్కరాయసముద్రం నవంబర్ 02 సూర్య న్యూస్** బుక్కరాయసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఆసుపత్రి అభివృద్ధి సమావేశం( హెచ్ డి ఎస్ ) మండల ప్రజా పరిషత్






అధ్యక్షురాలు దాసరి సునీత (ఎంపీపీ) ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాట్లాడుతూ ఆస్పత్రిలో మౌలిక వసతుల కోసం, మరియు శానిటేషన్, ఎలక్ట్రికల్, నేషనల్ క్వాలిటీ అసూరెన్స్ గ్యాప్స్ లేకుండా చేయాలని మరియు వివిధ పనుల కోసం ఆమోదం తెలపడం జరిగిందని తెలియజేశారు. సిబ్బంది అందరూ అందుబాటులో ఉండి ప్రజలకు సేవ చేయాలని వారు తెలియజేశారు. ఆస్పత్రి అభివృద్ధి సభ్యులు అయిన పసులూరు గ్రామ సర్పంచ్ కల్పలత రెడ్డి, మన్నేరు కొండమ్మ పరమేష్, వైద్యాధికారి డాక్టర్ స్వాతి, మండల్ డెవలప్మెంట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ హనుమంత రెడ్డి, పిహెచ్ఎన్ చెన్నమ్మ, నాగలక్ష్మమమ్మ , హెల్త్ ఎడ్యుకేటర్ ఫాతిమా, ఫార్మసిస్ట్ మహబూబ్ బాషా, సీనియర్ అసిస్టెంట్ సునీత, సూపర్వైజర్ సత్యనారాయణ, ఆయుష్ కాంపౌండర్ నళిని,మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

### అఖిల భారత పశుగణన లో భాగంగా

# ఆకస్మిక తనిఖీ

**జిల్లా పశు సంవర్ధక శాఖ ఉప సంచాలకులు డాక్టర్ రమేష్ రెడ్డి**

**బుక్కరాయసముద్రం నవంబర్ 02 సూర్య న్యూస్** వికలాసముద్రం మండలంలోని ప్రస్తుతం దేశ వ్యాప్తంగా జరుగుచున్న అఖిల భారత పశు గణన లో భాగంగా ఈ రోజు



రేకుల కుంట గ్రామంలో పశు గణన ఎలా జరుగుచున్నది, సిబ్బంది ఎలా పనిచేయుచున్నది పై అధికారుల సూచనలు ఎలా పాటిస్తున్నది, రైతులు పశు గణన లో ఎంత వరకు సహకరిస్తున్నారు అనే విషయాలను పరిశీలించుటకు అనంతపురం పశుసంవర్ధక శాఖ ఉప సంచాలకులు డా రమేష్ రెడ్డి మరియు బుక్క రాయ సముద్రం పశు వైద్య శాల సహాయ సంచాలకులు డా రత్న కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. తనిఖీ ఆనంతరం పశు గణన జరుగుచున్న విధానం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అధికారికంగా గత నెల 25 వ తేది నుండి పశు గనన ప్రారంభం అయినప్పటికీ సాఫ్ట్వేర్ లో కొన్ని సమస్యలు ఉత్పన్నం కావటం వల్ల ఈ రోజు నుండి పూర్తి స్థాయి లో పశు గణన జరుగుతుందని అధికారులు తెలిపారు. పశు గణన లో పశు వైద్య సహాయకులు సరస్వతి, ప్రవీణ్, శివయ్య మరియు రాజేంద్ర ప్రసాద్ లు పాల్గొన్నారు.

## వైభవంగా గోవర్ధనగిరి పూజ కార్తీక దీపోత్సవం

**హిందూపురం నవంబర్ 02 సూర్య న్యూస్** పట్టణ పరిధిలో ఇస్కాన్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని శ్రీ వాసవి ధర్మశాల సత్రంలో అంగ రంగ వైభవంగా విశేష



పూజలు నిర్వహించారు. వైభవంగా గోవర్ధనగిరి పూజ– దామోదర్ కార్తీక దీపోత్సవం నిర్వహించారు. హిందూపురం ఇస్కాన్ ఇన్చార్జ్ శ్రీ కృష్ణ మాధవదాస్ ప్రభు భక్తులందరికీ హిందూపురం ఇస్కాన్ వారి ఆధ్వర్యంలో హరేకృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే హరే రామ హరే రామ రామ రామ హరే హరే అనే ప్రవచనములు చేశారు. భక్తులకు ప్రసాద పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పామి శెట్టి శేఖర్ ,కౌన్సిలర్ జయరాములు, మంచాల రూపమారుతి, సురువు రామాంజనేయులు, నామాల రవి, డిసి రఘునాథ్ ,ప్రసన్న, కిషోర్, సుధాకర్ , పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### ఏ ఒక్క రోడ్డుపై కూడా గుంతలు లేకుండా చేయడమే....

# “గుంతల రహిత ఆంధ్ర ప్రదేశ్” ప్రధాన ఉద్దేశం

**మాముడూరులో మిషన్ పాట్ హెూల్ ఫ్రీ (గుంతల రహిత ఆంధ్ర ప్రదేశ్) కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన మంత్రి ఆనం**

**గత ప్రభుత్వం రహదారులను పూర్తిగా విస్మరించింది...సంక్రాంతిలోగా నియోజకవర్గంలో రోడ్లను అందంగా తీర్చిదిద్దుతాం:మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**

**చేజర్ల/ నెల్లూరు నవంబర్ 02సూర్య న్యూస్ :** గత ప్రభుత్వం విస్మరించిన అన్ని రహదారులను మరమ్మతులు చేపట్టి ఏ ఒక్క రోడ్డుపై కూడా గుంటలు లేకుండా ప్రజలందరూ సాఫీగా ప్రయాణం చేయడమే గుంతల రహిత ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమ ప్రధాన ఉద్దేశంగా రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉదయం చేజర్ల మండలం మాముడూరు గ్రామంలో మిషన్ పాట్ హెూల్ ఫ్రీ (గుంతల రహిత ఆంధ్ర ప్రదేశ్) కార్యక్రమాన్ని మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. గుంటలమయమైన రోడ్డుపై కంకర చిప్స్ వేసి గుంతలను పూడ్చే పనులను స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి మొదలుపెట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఐదేళ్లలో ధ్వంసం చేసిన రోడ్లను మనకు ఆస్తిగా ఇచ్చి వెళ్ళిందని,అటువంటి రోడ్లను బాగు చేయడానికి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు శ్రీకారం చుట్టడం శుభపరిణామంగా మంత్రి చెప్పారు. గత ఐదేళ్లలో ఏ ఒక్క రోడ్డును కూడా పట్టించుకున్న దాఖలాలు లేవని, ఆత్మకూరు నియోజకవర్గం లో గత పదేళ్లుగా ఎమ్మెల్యేలుగా పని చేసిన వారు ఈ ప్రాంత అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని మండిపడ్డారు. గత ప్రభుత్వంలో రోడ్ల మరమ్మతులు చేయకపోవడంతో రోడ్లపై వెళ్లాలంటేనే ప్రయాణికులు హడలిపోయారని, అంతలా రోడ్లు దెబ్బతిన్నాయని మంత్రి చెప్పారు. గత ప్రభుత్వం ధ్వంసం చేసిన రోడ్లను బాగు చేసి ప్రజలందరూ సాఫీగా ప్రయాణించేందుకు తమ ప్రభుత్వం పాట్ హెూల్ ఫ్రీ ఏపీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు మంత్రి చెప్పారు. ఎన్నికల సమయంలో రాష్ట్రంలోని రోడ్ల దుస్థితిని మెరుగుపరుస్తామని ఇచ్చిన మాటకు కట్టుబడి తమ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్





రోడ్లపై పడిన గుంటలు పూడ్చేందుకు కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేసినట్లు మంత్రి చెప్పారు. ఆత్మకూరు నియోజకవర్గంలో రూ. 3.47 కోట్ల తో 15 ఆర్ అండ్ బి రోడ్డు పనులను మొదలుపెట్టినట్లు మంత్రి వివరించారు. మరో 30 కోట్లతో ఆర్ అండ్ బి అధికారులు పనులను ప్రతిపాదించినట్లు చెప్పారు. వచ్చే మార్చి 31 లోగా ఆత్మకూరు నియోజకవర్గం లో 70 కోట్లతో పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి రహదారుల మరమ్మత్తు పనులు పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టామని మంత్రి వివరించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా మొదటి ప్రాధాన్యతగా రోడ్లపై ఉన్న గుంటలను సంక్రాంతిలోగా పూడ్చేందుకు చర్యలు చేపట్టామని, వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి నూతన రహదారుల నిర్మాణాన్ని మొదలు పెడతామని మంత్రి స్పష్టం చేశారు. తన హయాంలో గొల్లపల్లి దగ్గర ఆగిన రోడ్డు నిర్మాణాన్ని తిరిగి తానే మొదలు పెడతానని, సంగం బ్యారేజ్ వరకు డబుల్ లైన్ రోడ్డు నిర్మించేందుకు కృషి చేస్తానని మంత్రి చెప్పారు. అలాగే వీర్ల గుడిపాడు బొగ్గెరు వాగు పై వంతెన నిర్మించి జాతీయ రహదారికి అనుసంధానం చేసేలా, సంగం గ్రామంలోని ఆర్ అండ్ బి రహదారికి సైడ్ కాలువలు, రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయమని అధికారులను ఆదేశించినట్లు మంత్రి చెప్పారు. ఆత్మకూరు నియోజక వర్గాన్ని మరోసారి అభివృద్ధి చేసేందుకు వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అన్ని రంగాల్లో ఆత్మకూరును ముందంజలో నిలపడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు మంత్రి వివరించారు. గ్రామాల్లోని సర్పంచులు కూడా తమ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని, గ్రామాల అభివృద్ధికి సహక రించాలని మంత్రి పిలుపునిచ్చారు. తొలుత మాముడూరు గిరిజన కాలనీలో సిమెంట్ రోడ్డు కు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలోని వినాయకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి, స్థానిక నాయకులు ఏర్పాటుచేసిన రోడ్ షోలో పాల్గొన్నారు. స్థానిక గ్రామస్తులందరూ మంత్రికి అపూర్వ స్వాగతం పలికారు. గిరిజన కాలనీలో మహిళలు తమకు రామాలయాన్ని మంజూరు చేయాలని విజ్ఞప్తి చేయగా, సానుకూలంగా స్పందించిన మంత్రి రామాలయాన్ని మంజూరు చేసి, నిర్మాణ పనులను సంక్రాంతి నుంచి మొదలుపెట్టేలా కృషి చేస్తామని చెప్పారు. అలాగే మరో సిమెంట్ రోడ్డును కూడా గ్రామానికి మంజూరు చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ ఈ గంగాధర్, ఆత్మకూరు ఆర్డీవో పావని, స్థానిక ప్రజా ప్రతినిధులు బొల్లినేని గిరినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం పట్టివేత

**పోలీస్ స్టేషన్ కు తరలింపు**

**ఏపీ స్టేట్ బ్యూరో నవంబర్ 02 సూర్య న్యూస్** కర్నూలు జిల్లాలోని మండల కేంద్రమైన చిప్పగిరి లో రేషన్ బియ్యం తరలిస్తున్న ఆటోని, బియ్యాన్ని, శనివారం రాత్రి చిప్పగిరి పోలీసులు పట్టుకున్నారు. బంటనహల్ గ్రామానికి చెందిన ఆటో నెంబర్ 4570 అప్పి ఆటోలో, బియ్యం గుంతకల్లు తీసుకెళ్తుండగా పోలీసులు చాకచక్యంతో పట్టుకున్నారు. ఆటోని పోలీస్ స్టేషన్ లోకి తీసుకెళ్లి ఉంచారు. రెవెన్యూ అధికారులకు బియ్యాన్ని అప్పజెప్తామని పోలీసులు విలేకరులకు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, చట్టపరమైన చర్యలు తీసుకుంటా మన్నారు. ఈ దాడుల్లో పోలీస్ కానిస్టేబుల్ కృష్ణ సాగర్ పాల్గొన్నారు.

## రాయదుర్గం నుంచి శ్రీశైలానికి ప్రత్యేక బస్సు




**రాయదుర్గం నవంబర్ 02 సూర్య న్యూస్** శ్రీశైలం ప్రత్యేక బస్సు సర్వీసు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ సురేశ్ తెలిపారు. కార్తీక మాసం సందర్భంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి రోజు సాయంత్రం 7 గంటలకు శనివారం రాయదుర్గం నుంచి అనంతపురం మీదుగా శ్రీశైలం వెళ్తుందని తెలిపారు. అందులో టికెట్ రిజర్వేషన్ తో కలిపి పెద్దలకు రూ.680, పిల్లలకు రూ 370 ఉంటుందని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పోగొట్టుకున్న ఫోన్ రికవరీ చేసిన పోలీసులు



**రాయదుర్గం నవంబర్ 02సూర్య న్యూస్** పోలీసు స్టేషన్ పరిధిలో వ్యక్తి పోగొట్టుకున్న సెల్ ఫోన్ ల ను పోలీసులు టెక్నాలజీ గుర్తించి బాధితుడికి అప్పగించారు. సీఐ తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. శుక్రవారం రాయదుర్గం పట్టణానికి చెందిన నాగభూషణం పనిమీద వెళ్తుండగా మార్గంమధ్యలో సెల్ ఫోన్ పోగొట్టుకున్నాడు.వెంటనే రాయదుర్గం పోలీసులకు గురువారం ఫిర్యాదు చేశాడు. సీఐ టెక్నాలజీ ఆధారంగా సెల్ఫోన్ స్వాధీనం చేసుకొని బాధితుడికి ఎస్సై బాలరాజు అందజేశారు.

### అగ్ని ప్రమాద బాధితులకు...

# పదివేల రూపాయలు ఆర్ధిక సహాయం

**రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు**

**తూర్పుగోదావరి /గోకవరం నవంబర్ 02సూర్య న్యూస్:-** అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయి నిరాసులైన ఓ కుటుంబానికి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు అండగా నిలిచారు. వారికి పదివేల రూపాయలు ఆర్థిక సాయం





అందజేసి, నేనున్నానంటూ భరోసా కల్పించారు. గోకవరం మండలం రంప ఎర్రంపాలెం పంచాయతీ పెంటపల్లి గ్రామంలో గత గురువారం దీపావళి రోజు అర్ధరాత్రి సమయంలో భగీరథ కాలనీలో కొండ చిన్న కృష్ణ, వెంకట రమణ దంపతులకు చెందిన తాటాకు ఇల్లు ప్రమాదశాస్తూ కాలిపోయింది. ఇంటిలోని బీరువాతో సహా మొత్తం 80 వేల రూపాయలు నగదు, బట్టలు, వంట సామాగ్రి కాలి బుడదయ్యాయి. ఈ విషయాన్ని స్థానికులు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు దృష్టికి తీసుకువచ్చారు. ఆ సమయానికి ఆయన అందుబాటులో లేరు. అనంతరం శనివారం రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు పెంటపల్లి గ్రామంలోని బాధితుల వద్దకు వెళ్లి వారిని పరామర్శించి పదివేల రూపాయలు అధిక సహాయం అందజేసి, భయపడవద్దని, ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించి, అన్ని విధాలా ఆదుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా తన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని, మన భారతదేశం, హిందూ ధర్మ పరిరక్షణ కోసం నిరంతరం పోరాట చేస్తాన్నారు. కష్టాల్లో ఉన్న ప్రతి ఒక్కరి దగ్గరికి వెళ్లి వారికి సాయం చేస్తున్నానని, ఇప్పటికే విద్య, వైద్య, ఆర్థిక పరంగా వేలాది మందికి సహాయం చేశానని, అలాగే దళితుల ఆడపడుచు గోంతేలమ్మ అమ్మవారి ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అనంతరం గ్రామానికి చెందిన ఉరుము వెంకట్రావు గత ఏడాది మృతి చెందాడు. ఆయన భార్య రమణ గత కొంత కాలం నుంచి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతుంది. ఆమెకు ముగ్గురు ఆడపిల్లలు ఆమెను రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు పరామర్శించి, వైద్య ఖర్చులకు సహాయం అందిస్తానని ధైర్యంగా ఉండాలని, భరోసా కల్పించారు. అనంతరం దుర్గమ్మ ఆలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

**విద్యతోపాటు, క్రీడల్లో రాణించాలి: సిఐ గంగాధర్**

**పోటీ ప్రపంచంలో విద్యార్థులు ముందు ఉండాలి: ఏపీ మోడల్ స్కూల్ చైర్మన్ గౌస్**

**గోనెగండ్ల నవంబర్0 2 సూర్య న్యూస్ :** మండల కేంద్రంలో స్థానిక ఏపీ మోడల్ స్కూల్లో జూనియర్ కళాశాల విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ సాంస్కృతి కార్యక్రమాలు చేపట్టారు. ఆటపాటలతో సందడి చేశారు.ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ షాహిన్ పర్వీన్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గోనెగండ్ల సీఐ ఏ గంగాధర్ పాల్గొన్నారు.సిఐ మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశలోని ఉన్నత లక్ష్యాలు ఎంపిక చేసుకొని వాటిని సాధించడానికి నిరంతరం కృషి చేయాలి అన్నారు. అలాగే పోటీ ప్రపంచంలో విద్యతోపాటు అని రంగాల్లో రాణించినప్పుడే చదివిన చదువుకి స్థారకత ఉంటుందన్నారు.







**ఘనంగా సీఐ జన్మదిన వేడుకలు :-** ఏపీ మోడల్ స్కూల్ చైర్మన్ షేక్ గౌస్ ఆధ్వర్యంలో గోనెగండ్ల సీఐ గంగాధర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.గోనెగండ్ల సిఐ గంగాధర్ కి జన్మదిన శుభాకాంక్షలు ఇలాంటి పుట్టినరోజు వేడుకలను రానున్న రోజుల్లో మరెన్నో జరుపుకోవాలని ఉద్యోగ రీత్యా ఉన్నత పదవులను పొందుతూ ఎప్పుడు ఎక్కడ విధులు నిర్వహిస్తున్న ఆ దేవుడి ఆశీస్సులతో మంచి ఆరోగ్యమును పొంది కుటుంబ సమేతంగా ఎల్లప్పుడు సంతోషంగా ఉండాలని షేక్ గౌస్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రామాంజనేయులు, మాజీ సర్పంచ్ రహమతుల్లా గానీ గ భాష,విలేకరులు తదితరులు పాల్గొన్నారు.